జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 27, ఏప్రిల్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



4 లో

## 'ఛీ'రల మాటేంటి? ఛండాలం?!

- షర్మిల పసుపుచీరపై వివాదమవుతున్న జగన్ వ్యాఖ్యలు
- పసుపు చీరపై జగన్ వ్యాఖ్యలతో మండిపడుతున్న మహిళలు
- భారతికి పసుపు చీరలు, డ్రెస్సులు లేవా అని బీటెక్ రవి ప్రశ్న
- పసుపు చీర కట్టుకున్న భారతి ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్
- సాక్షి లోగో వెనుక ఉన్నది పసుపు కాదా అన్న షర్మిల
- వైఎస్ దగ్గరుండి పసుపు కలర్ సూచించారని గుర్తు చేసిన షర్మిల
- జగనన్న ఇంత దిగజారిపోతున్నారా అని ఆవేదన
- జగన్‌కు స్పీచ్ రాస్తున్న వారిపై వైసీపీ అభ్యర్థుల ఆగ్రహం



3 లో

### హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం



### ఇదిగో రాజీనామా.. రేవంత్ ఎక్కడ?

4 లో



7 లో

### మద్యం డంపుల వెనుక... డాన్ కాకాణే...

### ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక భూ భక్ష పథకం

- పేదల భూములు బొక్కేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అడ్డు పెట్టుకుని భూ కబ్జాకు వైసీపీ నేతలు యత్నం
- వైసీపీనేతల భూ కబ్జాలతో ఒంటిమిట్టలో చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబంతో సహా ఆత్మహత్య



- ఇండోసోల్ కంపెనీకి 8,500 ఎకరాలు తక్కువ ధరకే కట్టబెట్టే ప్రయత్నం
- మాజీ మంత్రి దేవినేని

4 లో



# జగన్‌కు ముస్లిం రిజర్వేషన్ జంజాటం

- ఎన్డీయేతో వైరమా? బంధమా తేల్చలేక సతమతం
- ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న అమిత్‌షా, పియూష్
- దానిని ఇప్పటిదాకా ఖండించని వైసీపీ
- ఏది చెప్పినా సంకట పరిస్థితి
- వ్యతిరేకమంటే బీజేపీతో కటీఫ్
- సానుకూలమంటే ఏపీలో ముస్లిములు దూరం
- తండ్రి ఇచ్చిన రిజర్వేషన్లపై తనయుడి జంజాటం
- గతంలో సుప్రీంకోర్టులో లాయర్లను పెట్టి రిజర్వేషన్లు కాపాడిన టీడీపీ
- ఎన్డీయేలో ఉన్నా మౌజం, ఇమామ్‌లకు గౌరవవేతనాల్చిన బాబు సర్కారు
- రంజాన్‌తోఫా, దుల్హన్, విదేశీ విద్యతో ముస్లింలను మెప్పించిన నాటి టీడీపీ సర్కారు
- దుల్హన్‌కు లక్ష ఇస్తానని చేతులెత్తేసిన జగన్
- మౌజం, ఇమామ్‌లకు టీడీపీ సర్కారు గౌరవవేతనాలు
- వాటిని అటకెక్కించిన వైసీపీ సర్కార్
- ఇప్పుడు రిజర్వేషన్లు వ్యతిరేకించాలా? సమర్థించాలా?

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఎంకిపెళ్లి సుబ్బిచావు కొచ్చినట్లు.. బీజేపీ ప్రకటించిన ముస్లిం రిజర్వేషన్ల రద్దు అంశం, ఇప్పుడు వైసీపీని సంకటంలో పడింది. నిజానికి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చిందే తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. రెండు తెలుగు రాష్ట్రాల్లో అవి ప్రస్తుతం అమలులో ఉన్నాయి. ముస్లిం రిజర్వేషన్లు కొనసాగించేందుకు, నాడు టీడీపీ సుప్రీంకోర్టులో భారీ ఖర్చులతో న్యాయపోరాటం చేసి కాపాడింది. ఇదీ క్లుప్తంగా రిజర్వేషన్ల కథ. ఇప్పుడు వాటిని రద్దు చేస్తామని మిగతా.. 2లో



## ఐటి కంపెనీలు తెస్తా... యువత కలలు నెరవేరుస్తా!

- అహర్నిశలు కష్టపడతా... ప్రతిహామీ నిలబెట్టుకుంటా
- అధికారంలో రాగానే వైసిపి బాధిత దళితులకు న్యాయం
- మంగళగిరి రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్
- పెదకొండూరులో లోకేష్‌కు జనసైనికుల అపూర్వస్వాగతం

మంగళగిరి:

తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక మంగళగిరికి ఐటి కంపెనీలు తెచ్చి, యువత కలలను నెరవేరుస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దుగ్గిరాల మండలం పెదకొండూరు, పెదపాలెం, మోరంపూడి గ్రామాల్లో నిర్వహించిన రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. పెదకొండూరు గ్రామంలో యువనేతకు



అపూర్వ స్వాగతం లభించింది. తొలుత పెదకొండూరు గ్రామ శివార్లలోని శ్రీ కనక పుట్టలమ్మ అమ్మవారిని లోకేష్ దర్శించుకున్నారు.

అనంతరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు, జనసైనికులు, యువనేతకు మోటారు సైకిళ్లు, ట్రాక్టర్లతో ర్యాలీగా ఊరంతా తిప్పి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పెదకొండూరు ప్రజల అభిమానానికి యువనేత మంత్రముగ్ధుడయ్యారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో మంగళగిరి ఆటోనగర్ లో తాము తెచ్చిన ఐటి కంపెనీల మాదిరిగానే మిగతా.. 2లో

## రేవంత్‌రెడ్డికి 'కమ్మ'టి షాక్

- మాకు ఒక్క ఎంపీ సీటివ్వరా?
- ఏమిటీ మీ రెడ్ల కులపిచ్చి?
- మేం ఎంపీ సీటుకు పనికిరామా?
- కమ్మలతోనే కదా మీరు ఎదిగింది?
- అన్ని పదవులూ రెడ్లకే ఇస్తారా?
- కాంగ్రెస్‌కు కమ్మల ఓట్లు అవసరం లేదా?
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కమ్మ సంఘనేతల బహిరంగలేఖ



హైదరారాబాద్:

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి రెడ్డికుల పక్షపాతంపై తెలంగాణ కమ్మసంఘ నాయకులు విరుచుకుపడ్డారు. "తెలంగాణలో ప్రభావితమైన కమ్మ వర్గానికి ఒక్క ఎంపీ సీటు కూడా ఇవ్వరా? అన్ని పదవులూ రెడ్లకే కట్టబెడతారా? కమ్మలతో ఈ స్థాయికి వచ్చిన విషయం రేవంత్‌రెడ్డి మిగతా.. 5లో



## టీడీపీలో చేరిన డొక్కా

- వైసీపీకి డొక్కా గుడ్‌బై
- జిల్లా అధ్యక్ష పదవికి కూడా రాజీనామా
- దళిత నేత డొక్కాకు అడుగడుగునా అవమానాలే
- సీఎంను ఒక్కసారి చూపించాలని రెడ్లను వేడుకున్న విషాదం
- విధిలేక బయటకు వచ్చిన మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్
- డొక్కాను గౌరవించిన బాబు, లోకేష్

3 లో

## జలయజ్ఞం కాదు...దగా యజ్ఞం

- చింతలపూడి ప్రాజెక్టు పూర్తి చేశావా జగన్?
- భగవద్గీత, బైబిల్, ఖురాన్ అంటూ దగా చేశావ్
- పామాయిల్‌కు గిట్టుబాటు ధర అన్నావ్...చేశావా?
- చింతలపూడి సభలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి

చింతలపూడి, మహానాడు:

నవరత్నాల్లో ఒకట్కైన జలయజ్ఞంలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు..జలయజ్ఞం పేరిట ప్రజలను దగా చేశారని పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏలూరు జిల్లా చింతలపూడిలో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో షర్మిల ప్రసంగించారు. ఎలిజాను ఎందుకు కాంగ్రెస్‌లోకి వస్తున్నారు అని అడిగా. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఎందుకు ఉన్నానో తెలియదన్నారు. కనీసం



రోడ్లు వేపిద్దామంటే కూడా నిధులు ఇవ్వలేదు అని చెప్పారు. జగన్‌ను అపాయింట్‌మెంట్ అడిగితే ఒక్కసారి కూడా ఇవ్వలేదు అన్నారు. చింతలపూడి మిగతా.. 2లో





- జహీరాబాద్‌లో బీజేపీ గెలుపునకు కేసీఆర్ కంకణం
- కాలనాగు మోదీ..రిజర్వేషన్ల రద్దుకు కుట్ర
- నారాయణఖేడ్‌కు ఫార్మా విలేజ్ తీసుకువస్తా
- సురేష్ షెట్కర్‌ను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించండి
- జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## బిడ్డ బెయిల్ కోసం గూడు పురాణి...

హైదరాబాద్, మహానాడు:

బిడ్డ బెయిల్ కోసం జహీరాబాద్‌లో కేసీఆర్ కంకణం కట్టుకున్నాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. అంగీ మార్చినా.. రంగు మార్చినా బిజినెస్ పాటిల్‌ను బండకేసి కొడతారు...కేసీఆర్‌కు చెప్పాకే బీబీ పాటిల్ బీజేపీలో చేరారు..బిడ్డ బెయిల్ కోసం జహీరాబాద్‌లో బీజేపీని గెలిపించాలని కేసీఆర్ కంకణం కట్టుకున్నారు.. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే.. మిగతా.. 2లో



## ప్రధాని మోడీకి ఇటలీ ఆహ్వానం

- జి-7 శిఖరాగ్ర సదస్సు

న్యూఢిల్లీ, మహానాడు:

జూన్ 13 నుంచి 15 వరకు ఇటలీలో జరిగే జి-7 శిఖరాగ్ర సదస్సుకు రావాల్సిందిగా ప్రధాని మోడీని ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఆహ్వానించారు. శుక్రవారం ఆమెతో మాట్లాడిన మోడీ ఈ ఆహ్వానానికి కృతజ్ఞ తలు తెలిపారు. జి-20 కూటమి సదస్సులో తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకువెళ్ల డంపైనా చర్చించినట్లు ఆయన 'ఎక్స్'లో తెలిపారు.

జూన్ 4న వెల్లడి కాబోయే సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో మోడీ గెలుపుపై విదే శాలూ నమ్మకంతో ఉన్నా యన్న విషయాన్ని తాజా ఆహ్వానం చాటుతోందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

### అధికారంలోకి రాగానే అమరావతి పనులు
తరువాయి 3లో

### కొడాలి నాని నామినేషన్‌పై వివాదం
తరువాయి 3లో

### రాష్ట్రంలో వైసీపీ పనైపోయింది
తరువాయి 7లో

### డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని బదిలీ చేయాల్సిందే
తరువాయి 3లో

### వీవీ ప్యాట్లపై సుప్రీంకోర్టు తీర్పు
తరువాయి 5లో

2
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 27, ఏప్రిల్ 2024



కుటుంబంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మార్యాదపూర్వకంగా కలిసిన ఇంటర్మీడియట్ (ఎంపీసీ) స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ ఎస్.అనూజ్ఞ. అనూజ్ఞను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

## వైసీపీలోకి యనమల కృష్ణుడు

కాకినాడ,మహానాడు: కాకినాడ జిల్లాలో టీడీపీకి బిగ్ షాక్ తగిలింది. యనమల కృష్ణుడు ఆ పార్టీకి రాజీనామా చేశారు. రేపు జగన్ సమక్షంలో వైసీపీలో చేరనున్నారు . గత నలభై ఏళ్లగా అన్న యనమలకు, టీడీపీకి నమ్మకంగా ఉన్నారు కృష్ణుడు. తుని ఇంచార్జ్ మార్పుతో యనమల సోదరుల మధ్య విభేదాలు ఉన్నట్లు తెలుస్తోంది. 2014, 2019 ఎన్నికల్లో కృష్ణుడు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం యనమల కృష్ణుడు రాజీనామా జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# జలయజ్ఞం కాదు...దగా యజ్ఞం

(మొదటిపేజీ తరువాయి..)

ప్రాజెక్ట్ కోసం చేయని ప్రయత్నం లేదని, అలసి పోయి ఇక ఇక్కడ ఉంటే ప్రాజెక్ట్ పూర్తి కాదని నిర్ణయానికి వచ్చి కాంగ్రెస్‌లో చేరినట్లు చెప్పారు.

ఎలిజా చింతలపూడి నియోజకవర్గానికి రత్నం. ఈ రత్నం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో మీ ముందుకు వచ్చింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ ఇక్కడకు వచ్చారు. చింతలపూడి ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చాడు. ప్రాజెక్టు పూర్తయితే ఈ నియోజకవర్గంలో 2 లక్షల ఎకరాలు, పక్క నియోజకవర్గాల్లో 2 లక్షల ఎకరాలకు సాగునీరు వచ్చి ఉండేది కానీ, ఐదేళ్లలో చింతలపూడి పథకానికి తట్టెడు మట్టి పోయలేదు. జలయజ్ఞంలో ఒక్క ప్రాజెక్ట్ పూర్తి చేసిన పాపాన పోలేదు. పామాయిల్ పంటకు గిట్టుబాటు ధర అన్నారు... నష్టపరిహారం ఇస్తా అన్నాడు.. మరి చారు. 2019లో పంట తక్కువ ధరకే అమ్మితే పరిహారం ఇస్తామని మోసం చేశారు.

మేనిఫెస్టో నాకు భగవద్గీత.. బైబిల్.. ఖురాన్ అన్నాడు. ప్రజలను దగా చేశాడు. సీఎం అయ్యాక ఒక్క రోజు కూడా ప్రజల మధ్యకు వచ్చింది లేదు. రాష్ట్రాన్ని మొత్తం అప్పుల పాలు చేశారు. పదేళ్లలో కనీసం 10 కొత్త పరిశ్రమలు కూడా రాలేదు... మనకు మిగిలింది చేతిలో చిప్పేనని మండిపడ్డారు.




# బిడ్డ బెయిల్ కోసం గూడు పుఠాణి...

(మొదటిపేజీ తరువాయి..)

వాళ్లిద్దరిదీ గూడుపుఠాణి అని పేర్కొన్నారు. దొర గడీలు బద్దలు కొట్టి తెలంగాణ తల్లిని బంధ విముక్తి కల్పించిన ఘనత మీది. ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ప్రజా పాలన కొనసాగించుకుంటున్నాం. ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుం టున్నాం. డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తానన్న కేసీఆర్ మాట తప్పారు. అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.22,500 కోట్లు మంజూరు చేశాం. ఇంటి నిండా ఉద్యోగాలు ఇచ్చుకున్న కేసీఆర్ పదేళ్లలో రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు..కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.

### కాలనాగు మోదీ...

ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు ఇచ్చి వారికి దామాషా ప్రకారం అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్‌ది...బీసీ జనగణన చేపడి తేనే వారికి దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందుతాయి.. అందుకే బీసీ జనగణన చేపట్టేందుకు అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించు కున్నామని చెప్పారు.

మేమిద్దరం మాకు ఇద్దరు అన్నట్లు.. మోదీ, అమిత్ షాకు ఆదాని, అంబానీ తోడయ్యారు. వాళ్లంతా కలిసి రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర చేస్తున్నారు. బీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ కాదు.. బ్రిటిష్ జనతా పార్టీ. మతాలు, జాతుల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని దోచుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేసేందుకే బీజేపీ 400 సీట్లు కావాలంటోంది..మోదీ కాలనాగు లాంటి వాడు. మనసులో పగ పెట్టుకుంటారు. నల్ల చట్టాలపై కొట్లాడిన రైతులపై మోదీ పగ పట్టారు. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి రైతులను ఆదాని, అంబానీలకు బానిసలుగా మార్చాలని చూస్తున్నారు. 400 సీట్లు గెలిచి రిజర్వేషన్లు రద్దు చేయాలనుకుంటు న్నారు. పదేళ్లు మోసం చేసిన వారికి ఓటేస్తారా..వంద రోజుల్లో మీకు సంక్షేమం అందించిన వారికి ఓటేస్తారా ఆలోచించండి.

### సురేష్ షెట్కర్‌ను గెలిపించండి

జహీరాబాద్ అభివృద్ధి జరగాలంటే నిజాయితీకి మారుపేరు



సురేష్ షెట్కర్‌ను లక్ష మెజారిటీ తో గెలిపించండి.. ఇంటర్ మొదటి, రెండవ, మూడవ ర్యాంకు సాధించిన ప్రభుత్వ కళాశాలల్లో లైబ్రరీల ఏర్పాటుకు రూ.2 కోట్లు ఈ వేదిక నుంచి మంజూరు చేస్తున్నా..ఈ ప్రాంతానికి మహిళా ఐటీఐ ఇచ్చే బాధ్యత నాది..నారాయణఖేడ్‌లో 2 వేల ఎకరాలు సేకరించి ఫార్మా విలేజ్ తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తమదని చెప్పారు.

# జగన్‌కు ముస్లిం రిజర్వేషన్ జంజాటం

(మొదటిపేజీ తరువాయి..)

కేంద్రమంత్రులు అమిత్‌షా, పీయూష్ షోయల్ ప్రకటించారు. మరి బీజేపీ ప్రకటనను వ్యతిరేకించాలా? సమర్ధించాలా?.. ఇదీ జగన్ జంజాటం!

ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న అమిత్‌షా-పీయూష్ ప్రకటన వైసీపీని రాజకీయంగా ఆత్మరక్షణలో పడేసింది. బీజేపీ అగ్రనేతలు రిజర్వేషన్ల రద్దుపై ప్రకటన చేసి ఇన్ని గంటలయినా, వైసీపీ అధినేత- సీఎం జగన్ దానిపై స్పందించకపోవడం ముస్లిం వర్గాల్లో చర్చనీయాంశమయింది. బీజేపీ నేతల ప్రకటనను జగన్ ఖండించకపోవడంపై, ముస్లిం వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తండ్రి ఇచ్చిన రిజర్వేషన్లను రద్దు చేస్తామని బీజేపీ నేతలు ప్రకటిస్తే, దానిని వ్యతిరేకించకుండా మౌనంగా ఉండటమేమిటన్నది, వారి ఆగ్రహానికి అసలు కారణం. దీనిపై మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు కూడా స్పందించకుండా, మౌనంగా ఉండటాన్ని ముస్లిం వర్గం జీర్ణించుకోలేకపోతోంది.

ఇప్పటివరకూ జగన్ ఎన్డీయే వైపే ఉన్నారని ముస్లిం-క్రైస్తవ వర్గాలకు తెలుసు.తెలియదనుకుంటే అమాయకత్వమే. ఎన్డీయే తీసుకువచ్చిన ప్రతి బిల్లునూ వైసీపీ స్వాగతించింది. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికకు బీజేపీ అడక్కపోయినా.. వైసీపీ మద్దతునిచ్చిన విషయం కూడా మైనారిటీ వర్గాలకు తెలుసు. ఈశాన్య రాష్ట్రాల్లోని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో, క్రైస్తవులపై దాడులు జరిగినా జగన్ ఖండించలేదు. అయినా కూడా ఏపీలో క్రైస్తవులు దానిని పట్టించుకోలేదు.

బీజేపీ ముస్లింలకు వ్యతిరేకమని తెలిసికూడా, జగన్ కేంద్రంలోని బీజేపీ సర్కారుకు మద్దతునిచ్చారు. కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ కూడా, ప్రధాని మోదీకి జగన్ దత్తపుత్రుడని అభివర్ణించారు. అయినా ఏపీలో ముస్లిం వర్గాలు పెద్దగా పట్టించుకోలేదు. అంటే జగన్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మద్దతుదారన్న విషయం, మైనారిటీలకు తెలుసన్నది మనం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

కానీ ఇప్పుడు బీజేపీ.. ఏకంగా ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించిన తర్వాత కూడా, జగన్ మౌనంగా ఉండటాన్ని ముస్లిం వర్గాలు సహించలేకపోతున్నాయి. ముస్లిం రిజర్వేషన్లతో తమ వర్గాలకు ఉద్యోగాలు, ఇతర అవకాశాలు లభిస్తున్న నేపథ్యంలో, దాని నుంచి వేరు చేసేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలపై.. తాము గెలిపించిన జగన్ స్పందించకపోవడాన్ని ముస్లిం వర్గాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. . జగన్ మౌనం ...ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న బీజేపీ ప్రకటనను ఆమోదిస్తున్నట్లు అర్ధమవుతోందని, ముస్లిం నేతలు స్పష్టం చేస్తున్నారు. అయితే ఈ అంశంలో జగన్ జంజాటం ముస్లిం వర్గాలకు అర్ధమయినట్లు లేదు. ఒకవేళ ముస్లిం రిజర్వేషన్ల తొలగింపును అడ్డుకుంటామని జగన్ ప్రకటిస్తే, బీజేపీతో శత్రుత్వం తప్పదు. ఇప్పటివరకూ ఉన్న లోపాయకారీ ఒప్పందాలు- అవసరార్ధ బేరాలు వేరు. నేరుగా ప్రకటనతో వచ్చే శత్రుత్వం వేరు. అప్పుడు బీజేపీ విశ్వరూపం చూపిస్తే, తట్టుకోవడం జగన్‌కు మహా కష్టం. అదే బీజేపీ నేతల ప్రకటనను స్వాగతిస్తున్నామని చెబితే, రాష్ట్రంలో ముస్లిం ఓట్లకు మంగళం పాడినట్లే లెక్క. అందుకే ముస్లిం రిజర్వేషన్ల రద్దు ప్రకటనపై, జగన్‌లో జంజాటం కనిపిస్తోందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

నిజానికి ఇది టీడీపీకి ఎన్నికల్లో కలసి వచ్చిన అంశం. వారి ప్రకటనపై జవాబిచ్చే బాధ్యత జగన్‌దే కావడంతో, టీడీపీ నాయకత్వం ఈ అంశంపై వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే బీజేపీ పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో అమిత్‌షా-గోయల్ ప్రకటన ఆ పార్టీ అభ్యర్ధులకు శాపమే అయినప్పటికీ, మిగిలిన నియోజక వర్గాల్లో పోటీ చేస్తున్న టీడీపీకి మాత్రం సానుకూల అంశమే.

ఎందుకంటే గత చంద్రబాబు ప్రభుత్వంలో బీజేపీ కూడా భాగస్వామిగా ఉంది. అప్పుడే ముస్లిం వర్గాలకు బాబు సర్కారు, అనేక సంక్షేమ పథకాలు అమలుచేసింది. దుకాణ్-మకాన్‌తోపాటు మౌజం, ఇమామ్‌లకు గౌరవ వేతనాలు ఇచ్చింది. జగన్ ఐదేళ్ల ప్రభుత్వంలో వాటిని అటకెక్కించారు. బాబు సర్కారులో ముస్లింలకు విదేశీ విద్య కింద 15 లక్షల రూపాయల ఆర్ధిక సాయం చేసింది. ప్రధానంగా రిజర్వేషన్లు కొనసాగేలా టీడీపీ సుప్రీంకోర్టులో ప్రముఖ లాయర్లకు కోట్ల రూపాయలిచ్చి, వాటిని కాపాడిన విషయాన్ని ముస్లిం వర్గాలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు.

ఉమ్మడి రాష్ట్రంలో 13 జిల్లాల్లో ఉర్దును రెండవ భాషగా ప్రకటించింది టీడీపీ ప్రభుత్వమే. అసలు ఏపీలో ఉన్న రెండు ఉర్దు యూనివర్శిటీలు నిర్మించింది కూడా టీడీపీ ప్రభుత్వమే కావడం విశేషం. హైదరాబాద్‌లో తొలి హజ్‌హౌస్ నిర్మించిన టీడీపీ, తర్వాత కడప, విజయవాడలో కూడా వాటిని నిర్మించింది. అక్కడికి వెళ్లేందుకు విమాన సౌకర్యం కూడా కల్పించింది.

బీజేపీ తన మంత్రివర్గంలో ఉన్నప్పటికీ.. ముస్లింలకు రంజాన్‌తోఫాతోపాటు, సంక్రాంతి కానుకలు కూడా పంపిణీ చేయడాన్ని ముస్లిం వర్గాలు ఇప్పటికీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తుంటారు. పేదల పెళ్లిళ్ల కోసం దుల్హన్ పథకం కింద 50 వేల రూపాయల ఆర్ధికసాయం చేయగా, దానిని లక్షకు పెంచుతానన్న జగన్ హామీ.. ఇంకా హామీగానే మిగిలిపోయింది. తాము అధికారంలోకి వస్తే దానిని లక్ష రూపాయలు పెంచుతానని చంద్రబాబు ప్రకటించారు.

అంటే బీజేపీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ.. చంద్రబాబు ముస్లిం వర్గాలకు సంక్షేమ పథకాలు కొనసాగించిన అనుభవం ముస్లిం వర్గాలకు ఉంది. ఆ సమయంలో ముస్లిం వర్గాలపై ఎలాంటి దాడులు జరగకపోవడం కూడా ముస్లింలు టీడీపీ వైపు చూడటానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. పైగా రిజర్వేషన్లు కొనసాగేందుకు కోట్లాది రూపాయల ఖర్చుతో లాయర్లను పెట్టించి, దానిని కాపాడిన వైనం ముస్లిం వర్గాలకు తెలుసు. ఆ కృత జ్ఞత ముస్లిం యువకులు, విద్యావంతులలో స్పష్టంగా కనిపిస్తుంది.

కాబట్టి బీజేపీ నేతల ప్రకటన వల్ల టీడీపీకి రాజకీయంగా వచ్చే నష్టమేమీ లేదు. పైగా విభజన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో, టీడీపీ-బీజేపీ కలసి పోటీ చేసినా ముస్లిం వర్గాలు కూటమికి ఓటేయడాన్ని విస్మరించకూడదు. ముఖ్యంగా ఇటీవల జరిగిన ఓ సంఘటన ముస్లిం సమాజంలో టీడీపీపై కృతజ్ఞతను మరింత పెంచింది.

నిడదవోలుకు చెందిన ముస్లిం యువకుడు మలేసియాలో మరణించాడు. భౌతికకాయాన్ని ఇక్కడకు తెచ్చేందుకు కుటుంబసభ్యులు, జగన్ ప్రభుత్వం చుట్టూ తిరిగినా పట్టించుకోలేదు. దానితో టీడీపీ ఎన్‌ఆర్‌ఐ వింగ్ రంగంలోకి దిగి, తమ ఖర్చులతో శవాన్ని నిడదవోలు పంపించిన వైనం ముస్లిం వర్గాల్లో ఇప్పటికీ బలంగా నాటుకుపోయింది.

ఎటొచ్చీ రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొనేది మాత్రం.. వైసీపీ మాత్రమేనన్నది, రాజకీయ పరిశీలకుల విశ్లేషణ. బీజేపీ నేతల ప్రకటనను వ్యతిరేకించకపోతే, ముస్లిం వర్గాలు గంపగుత్తగా టీడీపీకి ఓటు వేయడం ఖాయం. అలాగని ధైర్యం చేసి బీజేపీ ప్రకటనను వ్యతిరేకిస్తే, వైసీపీ రాజకీయ ఉనికి ప్రమాదంలో పడినట్లే లెక్క. అందుకే జగనన్న జంజాటం! మరి ముస్లిం రిజర్వేషన్ల రద్దును వైసీపీ వ్యతిరేకిస్తుందా? సమర్ధిస్తుందా? వెయిట్ అండ్ సీ.

# ఐటి కంపెనీలు తెస్తా...యువత కలలు నెరవేరుస్తా!

(మొదటిపేజీ తరువాయి..)

అధికారంలోకి వచ్చాక కొత్త కంపెనీలను రప్పిస్తాం. అహర్నిశలు కష్టపడి మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా. 2019లో ఓడిపోయాక మంగళగిరి ప్రజల మనసు గెలుచుకోవాలనే పట్టుదలతో ప్రయాణం ప్రారంభించాను.

గెలిచినోళ్లు నియోజకవర్గాన్నిపట్టించుకోకుండా వెళ్లిపోతే, ఓడిపోయినా 29సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సొంత నిధులతో అమలుచేశాను. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే ఒక్క రోడ్డుగానీ, సిమెంటు బల్లగానీ వేశారా? నేను చేసిన సంక్షేమంలో 10వవంతైనా చేయగలిగారా? మెయిన్ రోడ్డుపై కనీసం గుంతలు కూడా పూడ్చలేకపోయారు. ఎమ్మెల్యే ఆర్కే ఒక్కసారి కూడా ఈ గ్రామానికి ముఖం చూపలేదు.

నేను రెండుసార్లు వచ్చి ప్రజల కష్టాలు తెలుసుకున్నా. అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ వ్యాప్తంగా భూగర్భ డ్రైనేజి ఏర్పాటుచేస్తా. కృష్ణానది నుంచి పైప్ లైన్ వేసి ఇంటింటికీ కుళాయిద్వారా నీరు అందిస్తాం. పెండింగ్ రోడ్లు, డొంకరోడ్ల నిర్మాణం చేపడతాం. అహర్నిశలు కష్టపడి మంగళగిరిని దేశంలోనే అభివృద్ధికి చిరునామాగా మార్చే బాధ్యత నేను తీసుకుంటా.

### కులాలపేరుతో చిచ్చుపెట్టేందుకు ముసుగునేతల కుట్ర

కాపునేతల ముసుగులో ఉన్న కొందరు జగన్ కోవర్టులు ప్రజలమధ్య చిచ్చుపెట్టేందుకు కుట్రపన్నుతున్నారు. జగన్ కాపు రిజర్వేషన్ రద్దుచేసినపుడు ఆ నేతలు పట్టించుకోలేదు. గత అయిదేళ్లుగా కాపు కార్పొరేషన్ కు ఒక్కరూపాయి కేటాయించ లేదు. కాపులకోసం కార్పొరేషన్ ఏర్పాటుచేసి నిధులు కేటాయించింది గత టిడిపి ప్రభుత్వం మాత్రమే. దళితుల కోసం చంద్రబాబు 27సంక్షేమ పథకాలు, పండుగ కానుకలు, పెళ్లికానుక, విదేశీవిద్య వంటివి అమలుచేస్తే, వైసిపి ప్రభుత్వం వాటన్నింటినీ రద్దుచేసింది.

జగన్ ముఖ్యమంత్రి అయ్యాక దళితులపై దాడులు పెరిగిపోయాయి. వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను దారుణంగా హతమార్చి శవాన్నిడోర్ డెలివరీ



చేశాడు. నాసిరకంపై మద్యంపై ప్రశ్నించిన ఓంప్రతాప్ ను పాపాల పెద్దిరెడ్డి హతమార్చారు. ఇసుక అక్రమాలపై ప్రశ్నించినందుకు తూర్పుగోదావరిలో వరప్రసాద్ కు గుండు కొట్టించారు. కరోనా సమయంలో పిపిఇ కిట్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను మానసికంగా వేధించి గుండెపోటు వచ్చేలా చేసి ప్రాణాలు తీశారు.

40 రోజుల్లో ప్రజాప్రభుత్వం వచ్చిన వెనువెంటనే వైసిపి బాధిత దళిత కుటుంబాలకు న్యాయం చేసే ప్రక్రియ ప్రారంభిస్తాం. జగన్ ప్రభుత్వం రద్దుచేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్దరిస్తాం. జగన్ కు శవరాజకీయాలంటే ఇష్టం. 2014లో తండ్రి శవం, 2019లో బాబాయి శవంతో రాజకీయం చేసిన జగన్... ఈసారి పెన్షన్లు ఇవ్వకుండా 32 మంది వృద్ధులను చంపి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తు న్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రస్తుతం 3వేలు ఉన్న వృద్ధాప్య పెన్షన్ ను 4వేలకు పెంచుతాం.

### యువనేత ఎదుట పెదకొండూరు వాసుల సమస్యలు

పెదకొండూరు ప్రజలు యువనేత లోకేష్ ఎదుట సమస్యలను విన్నవించారు. పెదకొండూరులో చదుకున్న యువత ఉపాధిలేక ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజి, పంటపొలాలకు పిల్లకాల్వలు సరిగా లేవు. రెవిన్యూ రికార్డులు సరిగా లేవు. అడంగళ్, 1-బి పత్రాల కోసం రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇసుక మాఫియా కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. గ్రామంలో యువకులు ఆడుకోవడానికి ఆటస్థలం, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుచేయండి. గ్రామంలోని పుట్టాలమ్మ గుడితోపాటు శివాలయాలు, జనార్దనస్వామి ఆలయాల అభ్యృవృద్ధికి నిధులు కేటాయించండి. ఆధార్ కార్డుల్లో వయసు తప్పుల తడకగా నమోదుచేయడంతో ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బంది పడుతున్నాం.

ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్‌ను నియమించాలి. కౌలురైతులకు ప్రభుత్వం నుంచి సాయం అందడం లేదు. పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులను ఆదుకోవాలి. సబ్సిడీపై డిఎపి, పొటాష్, ఇతర ఎరువులను అందించాలి. గ్రామంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. యువనేత లోకేష్ స్పందిస్తూ... అధికారంలోకి రాగానే పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. రెవిన్యూ రికార్డులు సరిచేసి రైతుల ఇబ్బందులను తొలగిస్తాం. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం. కౌలురైతుల చట్టాన్ని పకడ్బందీగా అమలుచేసి కౌలురైతులకు న్యాయంచేస్తాం.

ఆలయాలను అభివృద్ధిచేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, తాగునీటి పైప్ లైన్ ఏర్పాటుచేశాక సిమెంటు రోడ్లు నిర్మిస్తాం. ఆధార్ కార్డుల్లో తప్పులను సరిచేయిస్తాం. రైతులకు ఎరువుల సబ్సిడీ, ఇన్ పుట్ సబ్సిడీలు అందించి ఆదుకుంటాం. మంగళగిరిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా, మీ చుట్టూ తిరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా, నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు.

### లోకేష్ ఎదుట పెదపాలెం ప్రజల సమస్యల వెల్లువ

పెదపాలెం ప్రజలు తమ సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. గ్రామంలో సైడు కాల్వలు నిర్మించి డ్రైనేజి సమస్యను పరిష్కరించాలి. దళితులు, పల్లెకారులు, గౌడలకు కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలి. ఎంఎస్ఎంఈలకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహించాలి. శ్మశానికి వెళ్లేందుకు రోడ్డునిర్మించాలి. పొలాలకు వెళ్లే డొంకరోడ్ల నిర్మాణం చేపట్టాలి. మీ-సేవ ఆపరేటర్లను ఆదుకోవాలి. ప్రస్తుతం ఊరికి దూరంగా గొడవర్రు వద్ద పనికిరాని స్థలాలిచ్చారు. సొంత గ్రామంలోనే ఇళ్లస్థలాలివ్వాలి. ప్రభుత్వభూముల్లో నివసిస్తున్నవారికి పట్టాలివ్వాలి. గ్రామంలో జూనియర్ కళాశాల నిర్మించాలని కోరారు.

యువనేత నారా లోకేష్ స్పందిస్తూ... అధికారంలోకి వచ్చాక అండర్ గ్రౌండ్ డ్రైనేజి, తాగునీటి పైప్ లైన్ ఏర్పాటుచేసి కుళాయిలు అందిస్తాం.. గ్రామస్తుల కోరిక మేరకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపడతాం. ఎంఎస్ఎంఈలకు గతంలో మాదిరిగా ప్రోత్సహాకాలు అందజేస్తాం. వల్లభాపురం నుంచి పెదపాలెం వరకు రోడ్డునిర్మాణం చేపడతాం. మీ-సేవ ఆపరేటర్ల సేవలను వినియోగించుకొని ఆ వ్యవస్థను బలోపేతం చేస్తాం. నిరుపేదలకు ఇళ్లు, ప్రభుత్వభూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలు అందజేస్తాం. గ్రామంలో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి జూనియర్ కాలేజి ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 27, ఏప్రిల్ 2024

# కొడాలి నాని నామినేషన్‌పై వివాదం




గుడివాడ:

కృష్ణా జిల్లా గుడివాడ అసెంబ్లీ వైకాపా అభ్యర్థి, మాజీ మంత్రి కొడాలి నాని నామినేషన్‌పై వివాదం ఏర్పడింది. నామినేషన్ పత్రాల్లో తప్పుడు సమాచారం చేర్చారంటూ రిటర్నింగ్ అధికారి (ఆర్వో)కు తెదేపా నేతలు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కార్యాలయాన్ని క్యాంపు కార్యాలయంగా వినియోగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

భవనాన్ని అద్దెకిచ్చినట్లు అధికారులు పేర్కొన్న పత్రాలను దీనికి జత చేశారు. తప్పుడు సమాచార మిచ్చిన నాని నామినేషన్‌ను తిరస్కరించాలని కోరారు. ఏ ప్రభుత్వ కార్యాలయాన్నీ వినియోగించలేదని కొడాలి నాని తన అఫిడవిట్‌లో పేర్కొన్న నేపథ్యంలో ఆధారాలతో తెదేపా ఫిర్యాదు చేసింది. రిటర్నింగ్ అధికారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## రేపు తల్లి, భార్యను కూడా

# టిడిపి వాళ్లు అంటాడేమో?!

**విజయవాడలో గులకరాయి ఏ శవాన్ని లేపుతుందో!**

**జగన్ వ్యాఖ్యలపై యువనేత నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు**

మంగళగిరి,మహానాడు:

జగన్ సొంత చెల్లి పసుపుచీర కట్టుకుంటే టిడిపి అంటున్నారు, పసుపుచీర కట్టుకున్న వారంతా టిడిపి అయి పోతారా? ఆయన తల్లి,భార్య కూడా పసుపుచీర కట్టుకున్నారు, రేపు వారు కూడా టిడిపి అంటారేమోనని యువనేత నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మంగళగిరి నియోజకవర్గం పెదపాలెం గ్రామ రచ్చబండ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ... సొంత తల్లి,చెల్లిని మెడపట్టి గెంటేసిన వాడు రాష్ట్రంలోని మహిళలకేం న్యాయం చేస్తాడో రాష్ట్రప్రజలంతా ఆలోచించాలని లోకేష్ అన్నారు. విజయవాడలో ఎవరో జగన్ పై విసిరారని చెబుతున్నగులకరాయి బాల్ మాదిరిగా జగన్ కు తగిలి, ఆ తర్వాత వెల్లంపల్లి కంటికి తగిలిందట. గులకరాయి వల్ల ఏ శవం లేవబోతుందో చూడాలి. రాబోయే ఎన్నికల్లో ఈ డ్రామాలన్నింటికీ రాష్ట్ర ప్రజలు సమాధానం చెప్పబోతున్నారని లోకేష్ పేర్కొన్నారు.



# హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం

- హరీష్ తెలివి మోకాళ్లలో కాదు.. అరికాళ్లలోకి జారి నట్టుంది
- హరీష్ రావుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్

హైదరాబాద్, మహానాడు

మోసం చేయాలనుకునే ప్రతీసారి హరీష్‌కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది. హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం. ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా? చాంతాడంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటుండు. రాజీనామా లేఖ అలా ఉండదు. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారు.

స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదు. హరీష్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారు. హరీష్ తెలివి మోకాళ్లలో కాదు.. అరికాళ్లలోకి జారినట్టుంది. హరీష్..ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్‌ను ఖచ్చితంగా స్వీకరిస్తున్నాం. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం... నీ రాజీనామా రెడీగా పెట్టుకో.



# టీడీపీలో చేరిన డొక్కా

(అన్వేష్)

అమరావతి: అనుకున్నదే అయింది. చాలాకాలం నుంచి అసంతృప్తి–అవమానంతో రగిలిపోతున్న వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి, దళితనేత డొక్కా మాణిక్య వరప్రసాద్ ఎట్టకేలకు ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆయన పార్టీకి కొద్దికాలం నుంచీ దూరంగా ఉన్నారు. తనకు టికెట్ ఇవ్వకపోవడంతో పాటు, కనీసం సీఎం జగన్ అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడాన్ని తీవ్ర అవమానంగా భావించారు.

'నేను మిమ్మల్ని ఏమీ అడగను. ఒక్కసారి నన్ను సీఎం గారి దగ్గరకు తీసుకువెళ్లండి" అని జాలిగా రెడ్డినేతలను అభ్యర్థిస్తూ.. గతంలో డొక్కా చేసిన అభ్యర్ధన, వైసీపీలో దళితుల స్థానమేమిటో చెప్పినట్టయింది. నిజానికి డొక్కా పార్టీకి రాజీనామా చేస్తున్నారంటూ మీడియాలో వచ్చినా, ఆయన దానిని ఖండించలేదు. అవరసమైనప్పుడు స్పందిస్తానన్నారు.

ఇప్పుడు ఎన్నికల ముందు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు రాసిన లేఖ పార్టీని ఇరుకున పెట్టింది. డొక్కా రాజీనామాతో వైసీపీకి మాదిగల ఓట్లు మరింత దూరమవుతాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నిజానికి డొక్కా వివాదరహిత నేత. హుందాతనం, విలువతో కూడిన రాజకీయాలు చేసే కొదిమందిలో ఒకరన్న పేరుంది. "డొక్కాకు టీడీపీలో చంద్రబాబునాయుడు, లోకేష్ చాలా ప్రాధాన్యం ఇచ్చారు. పార్టీలో చేరగనే టికెట్, ఎమ్మెల్సీ సీటి చ్చారు. పార్టీ అంతర్గత సమావేశాల్లో ఆయన అభిప్రాయానికి పెద్ద పీట వేశారు. మాదిగల సమస్యలను బాబు దృష్టికి తీసుకు వెళ్లడంలో బాగా కృషి చేశారు.

అలాంటిది ఆయన టీడీపీని కాదని వైసీపీలో చేరారు.



డొక్కా మనస్తత్వానికి వైసీపీ సరైంది కాదని, ఆయన అక్కడ ఎక్కువకాలం ఉండలేరని మాకు ముందే తెలుసు" అని ఓ మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.

**టీడీపీలో చేరిన డొక్కా**

మాజీ ఎమ్మెల్సీ, గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ టీడీపీలో చేరారు. హైదరాబాద్ నివాసంలో చంద్రబాబు నాయుడు సమక్షంలో శుక్రవారం తన అనుచరులతో వచ్చి పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి చంద్రబాబు నాయుడు పార్టీలోకి ఆహ్వానించారు.

# డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని బదిలీ చేయాల్సిందే

- పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కొందరు అధికారులు వినియోగించుకోనివ్వడంలేదని ఆరోపణ
- పోస్టల్ బ్యాలెట్ గడువుని మరింత పొడగించాలని ఈసీకి విజ్ఞప్తి
- పోలీసు అధికారులపై ఈసీకి మరోసారి బీజేపీ ఫిర్యాదు

విజయవాడ:

రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతల్లో వైఫల్యం ఉన్నా, రాజకీయ నేతలపై దాడులు జరుగుతున్నా డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి పట్టించుకోవటం లేదంటూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. డీజీపీని బదిలీ చేయాలంటూ ఏపీ ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలో ఈ మేరకు బీజేపీ నేతలు మరోసారి ఫిర్యాదు చేశారు. రాజేంద్రనాథ్‌రెడ్డిని తప్పించాలని ఇప్పటికే రెండు సార్లు ఫిర్యాదు చేశామని ప్రస్తావించారు.



కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌లు రాజకీయ సేవా అధికారులుగా మారిపోయారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. పోస్టల్ బ్యాలెట్‌ల జారీలో ఎన్నికల అధికారులు నిబంధనలు పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని ఉపయోగించుకోనివ్వకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల్లో ఉన్న 10 లక్షల మందికి పోస్టల్ ఓట్లు ఉన్నాయని, ఈ వ్యవహారంపై విచారణ జరిపి పోస్టల్ బ్యాలెట్ల గడువు సమయాన్ని మరింత పొడగించాలని భానుప్రకాశ్ రెడ్డి కోరారు.

# అధికారంలోకి రాగానే అమరావతి పనులు

- అబద్ధాలు చెప్పడంలో జగన్ అండ్ కో మాస్టర్ డిగ్రీ చేశారు
- నేను చేసిన సంక్షేమంలో 10శాతమైనా గెలిచినోళ్లు చేశారా?
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్

మంగళగిరి:

అధికారంలోకి వచ్చాక అమరావతి రాజధాని పనులను యుద్ధప్రాతిపదికన చేపడతామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం కృష్ణాయపాలెం వాసులతో యువనేత సమావేశమయ్యారు.



ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వం అమరావతి పనులు కొనసాగించి ఉంటే లక్షమందికి ఉపాధి అవకాశాలు లభించేవి. 2014లో జగన్ అసెంబ్లీలో మాట్లాడుతూ... విద్వేషాలు పెంచడం ఇష్టంలేదు, అమరావతికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు ముక్కలాట ఆడారు. కర్నూలు,విశాఖలో ఒక్క ఇటుక వేయలేదు. రాజధాని ఇక్కడే ఉంటుంది, జగన్ ని ఒప్పిస్తానని చెప్పిన ఆర్కే మూడు రాజధానులకు మద్దతుగా ఓటేశారు.

మూడు రాజధానుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కృష్ణాయపాలెం దళిత రైతులు ఆందోళనచేస్తే మాదిగ సోదరులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి బేడీలు వేసి జైలుకు పంపారు. ఆ రైతులకు టిడిపి అండగా నిలచింది. అమరావతిలో ఏర్పాటుచేసిన ఎస్ఆర్ఎం, విట్‌లో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి ప్రభుత్వంలో ఆగిపోయిన అమరావతి పనులు ప్రారంభించి మన ప్రాంతంలోనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

**పాతికేళ్లు పాలించినోళ్లు పట్టించుకోలేదు!**

మంగళగిరి నియోజకవర్గాన్ని పాతికేళ్లుగా గెలిచినోళ్లు పట్టించుకోలేదు. ఓడిపోయిన నేను ప్రజల మనస్సు గెలవాలని భావించి సొంతనిధులతో 29 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టా. గత అయిదేళ్లుగా నేను చేసిన సంక్షేమంలో 10 శాతమైనా వారు చేశారా? గుండెలమీద చేయ్యేసి ఆలోచించండి. అబద్దాలు చెప్పడంలో ముఖ్యమంత్రి జగన్ తో పాటు ఆర్కే లాంటి ఆయన సామంతులు మాస్టర్స్ డిగ్రీ చేశారు. వారు చెప్పేమాటలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

మంగళగిరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తా. కృష్ణాయపాలెం నుంచి పెనుమాక



వెళ్లే బ్రిడ్జికి కనీసం మరమ్మతులు కూడా చేపట్టలేదు. ప్రజా ప్రభుత్వం వచ్చాక ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడతా. పేదరికం లేని మంగళగిరి నియోజకవర్గాన్ని తీర్చిదిద్ది, అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా చేసే బాధ్యత తీసుకుంటా. నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా లోకేష్ విజ్ఞప్తిచేశారు.

**లోకేష్ దృష్టికి కృష్ణాయపాలెం వాసుల సమస్యలు**

కృష్ణాయపాలెం వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. మా గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది, దళితుల స్మశాన వాటిక వెళ్లే రోడ్డు, ప్రహరోడ నిర్మించాలి. ఇళ్లుమంజూరు చేయకపోవడంతో వాగులో డేరాలు వేసుకొని నివసించాల్సివస్తోంది, ఇళ్లులేని వారికి ఇళ్లపట్టాలు, ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. జాతీయ రహదారికి భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలి. పూర్తయిన టిడ్కో ఇళ్లు అప్పగించకపోవడంతో రుణంపై వడ్డీభారం పడుతోంది.

కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టాలి. టిడ్కో సముదాయంలో తాగునీటి సమస్య పరిష్కరించాలి. మద్యం ధరలు తగ్గించాలి. లారీలపై గ్రీన్ ట్యాక్స్, పన్నుల భారం తగ్గించాలి. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో ఇబ్బందులు పడుతున్నాం. పాత ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానాన్ని అమలుచేయాలి. గ్రామంలో చదువుకున్న వారికి ఉద్యోగాలు కల్పించాలి. బి.టెక్ వంటి ఉన్నతవిద్యతోపాటు ఇంటర్, డిగ్రీ చదివినవారికి కూడా ఉద్యోగావకాశాలు కల్పించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ.. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. దామాషా ప్రకారం స్మశానాలకు స్థలాలు కేటాయిస్తాం. నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడంతో పాటు ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత పట్టాలిస్తాం. నేషనల్ హైవే సంస్థతో మాట్లాడి రైతుల సమస్యను పరిష్కరిస్తాం. టిడ్కో ఇంటి రుణంపై వడ్డీ భారం తగ్గించేలా చూస్తామని హామీ ఇచ్చారు.

మద్యం ధరలు, షాపులు తగ్గించి మద్యాన్ని నియంత్రిస్తాం. లారీలపై గ్రీన్ ట్యాక్స్ భారం తగ్గిస్తామని, దేశంలోనే తక్కువ పన్నులు ఉండేలా చర్యలు తీసుకుంటాం. పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం అమలుచేస్తాం. చదువుకున్న వారికి అర్హతలను బట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# యువతి పాకిస్తానీ.. గుండె హిందూస్థానీ

**పాక్ యువతిలో భారతీయుడి గుండె**

చెన్నై,మహానాడు:

భారతీయుడి గుండెతో పాక్ యువతికి కొత్త జీవితం కలిగింది. మానవత్వం సరిహద్దులు దాటింది. ఓ భారతీయుడి గుండె పాకిస్థాన్ యువతికి కొత్త జీవితాన్ని ప్రసాదించింది. పాక్ చెందిన రశన్ (19) గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. తీవ్ర అనారోగ్యానికి గురైన ఆమెకు హృదయమార్పిడి చేయకపోతే ఆ వ్యాధి ఊపిరితిత్తులకు వ్యాపించే అవకాశమున్నట్లు వైద్యులు వెల్లడించారు. దీంతో చెన్నైలోని ఓ ఆస్పత్రిలో వైద్యులు అవయవదానం చేసిన భారతీయుడి గుండెను ఆ యువతికి విజయవంతంగా అమర్చారు.



# పదేళ్లు ఎమ్మెల్యే.. తిరువూరుకు ఏమైనా చేశాడా?

- ఇసుక, భూములు కాజేశాడు..ఇదేనా పాలన?
- నియోజకవర్గానికి ఐదేళ్లు జగన్ ఏం చేశాడు...
- తిరువూరు సభలో వై.ఎస్.షర్మిలారెడ్డి

తిరువూరు, మహానాడు:

ఎన్నికల ప్రచారంలో భాగంగా కృష్ణా జిల్లా తిరువూరు బహిరంగ సభలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి ప్రసంగించారు. తిరువూరు ఎమ్మెల్యే పదేళ్లుగా పాలించాడు. ఏమైనా నియోజకవర్గానికి పనికి వచ్చాడా? జగన్ ఐదేళ్ల క్రితం ఇక్కడకు వచ్చాడట. నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తెస్తా..300 చెరువులను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేస్తా అన్నాడట. ఒక్క చెరువు అయినా నింపాడా? ఫ్లోరైడ్ బాధితులు ఇక్కడ ఎక్కువ. కిడ్నీ బాధితులు ఎక్కువ. మంచినీటి కోసం ఒక ప్రత్యేక రిజర్వాయర్ కడతామని చెప్పి కట్టారా? అని ప్రశ్నించారు. మ్యాంగో ప్రాసెసింగ్ యూనిట్లు కడతాం అన్నారు..కోల్డ్ స్టోరేజ్ కడతామన్నారు. ఐటీఐ కాలేజీలు, పాలిటెక్నిక్ కాలేజీ అన్నారు. ఇచ్చిన ఒక్క హామీ నెరవేరలేదు. యథేచ్ఛగా నియోజకవర్గంలో భూములను దోచేశారు. మొత్తం ఇసుకను కాజేశారు. ఇదేనా పాలన? మళ్లీ మోసపోతామా? అని ప్రశ్నించారు. ఒక్క సీటు లేని బీజేపీకి బాబు, జగన్, పవన్ ముగ్గురూ బానిసలు. ఎవరికి ఓటేసినా దండగే. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పదేళ్లు ప్రత్యేక హోదా తీసుకువస్తామని చెప్పారు.



4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 27, ఏప్రిల్ 2024

## ‘ఛీ’రల మాటేంటి? ఛండాలం?!

(మార్తి సుబ్రహ్మణ్యం)

అయ్యవారిని చేయబోతే కోతి అయిందన్నది పాత సామెత. ఇప్పుడు వైసీపీ అధినేత, ఏపీ సీఎం జగన్ తన చెల్లి షర్మిల టీడీపీతో చేతులుకలిపిందని చెప్పేందుకు వాడుతున్న పదజాలం కూడా అలాగే కనిపిస్తోంది. సొంత చెల్లి చీరలపై జగనన్న చేసిన వ్యాఖ్య బూమెరాంగవడంతో, వైసీపీ అభ్యర్ధులు తలపట్టుకుంటు న్నారు. “అసలు జగన్ గారికి ప్రసంగాలు రాస్తున్న వారి మెదడు మోకాల్లో ఉందా? అరికాలిలో ఉందా? అసలు వాళ్లకు మెదడు ఉందా? ఉంటే ఎన్నికల సమయంలో ఇలా స్థాయి తక్కువ పదాలు సీఎం గారితో మాట్లాడించి మా కొంప ముంచుతారా” అని వైసీపీ అభ్యర్ధులు మండిపడు తున్నారు.

షర్మిల కొడుకు, జగన్ మేనల్లుడు రాజారెడ్డి పెళ్లి కార్డులు ఇచ్చేందుకు తల్లి షర్మిలారెడ్డి, తన భర్త బ్రదర్ అనిల్‌తో చాలామందని స్వయంగా కలిశారు. పెళ్లికి రావాలని ఆహ్వానించారు. తన పార్టీ కాని వారిని కూడా ఆమె పెళ్లి కార్డులిచ్చి పెళ్లికి ఆహ్వానించారు. తన తండ్రితో కలసి పనిచేసిన వారినీ కలిసి, నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. అందులో భాగంగానే టీడీపీ అధినేత-మాజీ సీఎం చంద్రబాబు నాయుడును కూడా ఆయన ఇంటికి వెళ్లి పెళ్లి కార్డు ఇచ్చారు.

వైఎస్-బాబు మధ్య రాజకీయంగా ఎంత వైరం ఉన్నప్పటికీ, వారిద్దరూ గతంలో ప్రాణస్నేహితులు. వార్దిదరి బంధం గురించి, పీసీసీ మాజీ చీఫ్ ఎమ్మెస్సార్.. ‘అపూర్వ సహోదరుల’ని చాలాసార్లు బహిరంగంగానే చెప్పారు. అది వేరే కథ. అయితే షర్మిల టీడీపీ అధినేత చంద్రబబును కలిసిన సమయంలో, పసుపు చీర కట్టుకున్నారు. సహజంగా మహిళలు శుభకార్యాల సందర్భంలో, పుసుపు చీరలే ఎక్కువ వాడతారన్న విషయం బహుశా, సీఎం జగన్‌కు ప్రసంగపాఠాలు రాసిచ్చే వారికి తెలియదన్నది కాంగ్రెస్ నేతల వ్యంగ్యోక్తి.

తాజాగా సీఎం జగన్ సొంత జిల్లాలో నిర్వహించిన ఎన్నికల సభలో.. తన సొంత చెల్లి షర్మిల కట్టుకున్న పసుపు చీర గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడం ద్వారా, మహిళల ఆగ్రహానికి గురయ్యారు. ‘పచ్చచీర కట్టుకుని తన తండ్రిని వ్యతిరేకించిన వారి వద్దకు వెళ్లి మోకరిల్లి, వారిచ్చిన స్క్రిప్టును మక్కీకి మక్కీ చదివే వీరా వైఎస్ వారసులు”? అని ప్రశ్నించిన జగన్ తీరు, మహిళాలోకానికి మింగుడుపడటం లేదు. పసుపుచీరపై జగన్ వ్యాఖ్యలు మహిళల ఓట్లకు గండికొట్టే వేనని వైసీపీ అభ్యర్ధులు సైతం అంగీకరిస్తున్న పరిస్థితి. ఇది హిందువులను ఒక్కరినే కాదు. యావత్ మహిళాలోకాన్ని అవమానించే వ్యాఖ్య అన్న ఆవేదన సర్వత్రా వినిపిస్తోంది.

అయితే దీనిపై షర్మిల.. తన జగనన్నకు ఘాటైన జవాబివ్వడంతో, వైసీపీ తెల్లముఖం వేయాల్సివచ్చింది. “ సాక్షి పత్రిక పేరు చుట్టూ పసుపు ఉంటుందని జగనన్న మర్చిపోయిన ట్లున్నారు. దానిని స్వయంగా నాన్న వైఎస్ రాజశేఖరరెడ్డిగారే సూచించారు. పసుపు శుభసూచికం. మనం కూరల్లో కూడా పసుపు వేసుకుంటాం. నేను పసుపుచీర కట్టుకుని చంద్రబాబు వద్దకు వెళ్లి, ఆయనకు మోకరిల్లానట. వీళ్లకు ఏమైనా బుద్ధి ఉందా? వేలమంది ఎదుట సొంత చెల్లి కట్టుకున్న చీర గురించి మాట్లాడతారా? పసుపు ఏమైనా టీడీపీ పేటెంటా? నేను కాదు.. మోదీకి, బీజేపీకి మోకరిల్లింది నువ్వు. బీజేపీ స్క్రిప్టు చదువు తున్నది నవ్వు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్టును చూసి మక్కికి మక్కీ చదివేది నువ్వు. నేను కాదు. సొంత చెల్లి కట్టుకునే చీరలపైనా మాట్లాడుతున్నావంటే ఎంత దిగజారుతున్నావో నీకు అర్ధమవు తోందా” అని షర్మిల వాతలు పెట్టిన వీడియో, సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. షర్మిల ఎదురుదాడిపై వైసీపీ వ్యూహబృందం, మాటలేక మౌనంగా ఉండటం ప్రస్తావనార్హం.

అటు సోషల్‌మీడియాలో కూడా జగన్ ప్రస్తావించిన, పసుపు చీర హాట్‌టాపిక్‌గా మారింది. ఆ సందర్భంగా జగన్-భారతీరెడ్డి కలసి ఉన్న ఫొటోలు ఉత్సాహవంతులు విడుదల చేశారు. అందులో భారతీరెడ్డి పసుపు చీర-డ్రెసు వేసుకున్న ఫొటోలు ఉండటంతో, వైసీపీ ఆత్మరక్షణలో పడింది. జగన్‌పై పోటీ చేస్తున్న బీటెక్ రవి కూడా, ‘జగన్.. ఒకసారి భారతీరెడ్డి రూములో ఆమెకు ఎన్ని పసుపు చీరలు, ఎన్ని పసుపు డ్రెస్సులు న్నాయో ఓసారి చూడు” అంటూ ఎద్దేవా చేశారు. ఇప్పుడు ఇవన్నీ సోషల్‌మీడియాకు మహా మేతగా మారాయి.

ఏదేమైనా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి.. తన సొంత చెల్లి కట్టుకునే చీర రంగుపై, వేలమందిలో బహిరంగంగా మాట్లాడ టాన్ని మహిళాసమాజం అంగీకరించడం లేదు. ఇది సీఎం స్థాయిని తగ్గించుకోవడమేనన్న వ్యాఖ్యలు అటు వైసీపీ వర్గాల్లోనూ వినిపిస్తున్నాయి. వైసీపీ మహిళా నేతలు సైతం ఇలాంటి వ్యాఖ్యలు, తమకే సిగ్గేస్తున్నాయనడం పరిశీలిస్తే.. జగన్ తన చెల్లి కట్టుకున్న చీరపై చేసిన వ్యాఖ్యలు, క్షేత్ర స్థాయిలోఎంత వ్యతిరేక పవనాలు వీస్తున్నాయో స్పష్టమవుతోంది.

అయితే ఇదంతా తమ అధినేతను మెప్పించేందుకు, ఆయ నకు ప్రసంగాలు రాస్తున్న మేధావుల ఓవర్‌యాక్షనేనని వైసీపీ సీనియర్లు మండిపడుతున్నారు. “ప్రసంగాలు రాసే వారికి మహిళల మనోభావాలు తెలిసట్లు లేవు. సున్నితమైన అంశాలు ఎన్నికల సమయంలో ఎంత కొంపముంచుతాయో వారికి అర్ధంకాకపోవడం, అలాంటి వారంతా జగన్‌గారి దగ్గర ఉండటం మా ఖర్మ’ అని ఓ మంత్రి వాపోయారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక భూ భక్ష పథకం

- పేదల భూములు బొక్కేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను అడ్డు పెట్టుకుని భూ కబ్జాకు వైసీపీ నేతలు యత్నం
- వైసీపీ నేతల భూ కబ్జాలతో ఒంటి మిట్టలో చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబంతో సహా ఆత్మహత్య
- ఇండోసోల్ కంపెనీకి 8,500 ఎకరాలు తక్కువ ధరకే కట్టబెట్టే ప్రయత్నం
- మాజీ మంత్రి దేవినేని

మంగళగిరి,మహానాడు:

దేశంలో ఎక్కడా అమలు చేయని చట్టాన్ని తీసుకు వచ్చి పేదల భూములను బొక్కేందుకు జగన్ రెడ్డి భూ భక్ష చట్టాన్ని తీసుకు వచ్చాడు.. దాన్ని అడ్డు పెట్టుకుని వివాదాలు సృష్టించి.. వైసీపీ నేతలు పేదల భూములు కొట్టేసేందుకు కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ భు కబ్జాదారుల ఆగడాలు తట్టుకోలేక కడప ఒంటిమిట్టలో చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబంతో సహా ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు.

రాష్ట్రంలో లాండ్ టైటిలింగ్ చట్టం 2023 అక్టోబరు 31 నుంచే అమల్లోకి వచ్చినట్టు.. ప్రభుత్వ జీవోనెం 512 ను తెచ్చింది. ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి దానికి చైర్ పర్సన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ 2023 డిసెంబర్ 29న ఉత్తుర్వులిచ్చారు. ఈ భూభక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఎన్నికల్లో ప్రజల్ని మోసం చేయడానికి ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటా నాటకాలాడు తున్నారు. దేశంలో ఏరాష్ట్రం చట్టం చేయకముందే ఇక్కడే చట్టం ఎందుకు చేశారో జగన్ సమాధానం చెప్పాలి?

ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజా, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం కొల్లగొట్టడం ద్వారా రూ. 8లక్షల కోట్లు స్వాహా చేశారు. ఈ పాపపు సొమ్మును భూముల్లోకి తరలించడానికి సివిల్ కోర్టులు అడ్డంకిగా ఉన్నవి. కోర్టుల రక్షణను తొలగించ డానికే రెవిన్యూ అధికారులకు సివిల్ కోర్టుల అధికారాల్ని కట్టబెడుతూ లాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చారు. జగన్ రెడ్డి బినామి ఇండో సోల్ కంపెనీకి ఒక్క రామాయపట్నం పరిసరాల్లోనే 8,500 ఎకరాల రైతుల భూముల్ని కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా జగన్ భూ మాఫియా లక్షలాది ఎకరాలు కబ్జా చేయడానికే తొందర తొందరగా ఈ చట్టం చేశారు.

జగన్‌కి ఓటు వేయడం రైతుల భూ హక్కుల్ని, పౌరుల ఆస్తి హక్కులపై అధికారాల్ని జగన్ కి కట్ట బెట్టడమే అవుతుంది. ఈ చట్టంలోని సెక్షన్-5 లో టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (టిఆర్వో) నియామకం గురించి వుంది. “ఏ వ్యక్తినైనా, వ్యక్తులనైనా టీ ఆర్వోగా నియమించవచ్చని స్పష్టపరుస్తున్నది. టిఆర్వోలు గా జగన్ ముఠా నచ్చిన వాళ్ళను నియమిస్తారు. ల్యాండ్ టైటిల్ రిజిస్టర్‌ల అసలు యజమానుల పేర్ల బదులు వైకాపా వారు



చెప్పిన పేర్లు వ్రాయించుకొని భూ కబ్బాలకు పాల్పడుతారు.

ఏదైనా ఆస్తి తమదేనంటూ ఎవరైనా తప్పుడు క్లెయిమ్ దాఖలు చేస్తే ఆ ఆస్తి వివాదంలో ఉన్నట్టు డిస్ప్యూట్ రిజిస్టర్‌లో టిఆర్వో నమోదు చేస్తారు. దీనిపై అసలు యజమాని సివిల్ కోర్టులకు వెళ్ళేందుకు అవకాశం లేకుండా ఈ చట్టం నిరోది స్తుంది. ఇలా అనేక ప్రమాదకర సెక్షన్లు ఈ చట్టంలో చేర్చారు. దీని ద్వారా లక్షలాది ఎకరాలు కబ్బా చేయడానికి లేదా కారు చౌకగా కొట్టెయ్యడానికీ ఆగమేగాల మీద ఈ భూభక్ష చట్టం చేశారు.

### మే 1నే పింఛన్లు ఇవ్వాలి

పింఛన్లకు నిధులు అట్టిపెట్టకుండా మార్చి 16-30 మధ్య రూ.13వేల కోట్ల నిధులు తన సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టాడు. పింఛన్లకు నిధుల కొరత పెట్టాడు. అవ్వాతాతల్ని ఎండల్లో తిప్పి అందులో ఎవరైనా చనిపోతే దాన్ని విపక్షాలకు అంటకట్టి శవ రాజకీయం చేసి, ఎన్నికల్లో లబ్దిపొందాలని జగన్ కుట్ర చేశారు. నాడు ఎన్నికల్లో లబ్దికి బాబాయి వివేకాను చంపించి శవరాజకీయం చేశారు. కోడి కత్తి డ్రామాలాడి ఎన్నికల లబ్ది పొంది రాష్ట్రాన్ని దోచుకున్నారు. నేడు జగన్ ధరల బాదుడు, ప్రభుత్వ నిధుల లూటీ, వివేకా హత్యలో తాడేపల్లి కుట్రల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే పింఛన్ల పంపిణీపై కుట్ర చేశారు. సచివాలయం సిబ్బందిని ఉపయోగించుకొని ఒక్కరోజులోనే పింఛన్ల పంపిణీ చేసి ఉండవచ్చు.

ఖజానాలో నిధులుంటే ఏప్రిల్ 1వ తేదీనే పింఛన్లు ఇచ్చి ఉండవచ్చు. తన కాంట్రాక్టర్లకు రూ.13 వేల కోట్లు దోచిపెట్టడం వల్లే ఏప్రిల్ 1న పింఛన్లు ఇవ్వలేకపోయాడనేది నిజం. ప్రతిపక్షాలు నిలదీసిన తర్వాత.. పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది.

చీఫ్ సెక్రటరీ ధనుంజయ రెడ్డి, సెర్ప్ సీఈఓ మురళీధర్రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిలు జగన్ రెడ్డి ప్రభావానికి లోనై పింఛన్ల పంపిణీ ఆలస్యం చేయక మే1 వ తేదీనే పింఛన్ల పంపిణీ ప్రారంభించాలి. మే నెలలో పింఛన్ల పంపిణీ ఆలస్యం చేసి అవ్వా తాతల మరణాలు జరిగితే దానికి జగన్ రెడ్డే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

రాబోయే చంద్రబాబు ప్రభుత్వం పింఛన్లు రూ.4 వేలకు పెంచి ఏప్రిల్ నుండి అమలు చేస్తుంది. దివ్యాంగులకు నెలకు పింఛన్ రూ.6 వేలకు పెంచుతుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లకు 50 ఏళ్ల వయస్సు వారికి కూడా పింఛన్లు అందిస్తుంది.

## ఇదిగో రాజీనామా.. రేవంత్ ఎక్కడ?

- రాజీనామాతో గన్‌పార్క్ చేరుకున్న మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్, మహానాడు

కాంగ్రెస్ 6 గ్యారంటీలు 13 హామీల అమలు కోసం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తన రాజీనామా పత్రంతో గన్ పార్కుకు చేరుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ, ఆరు గ్యారంటీలు ఆగస్ట్ 15లోగా అమలు చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చెప్పారు. హామీలు అమలైతే ఉప ఎన్నికల్లోనూ పోటీ చేయనని చెప్పారు. తనకు రాజకీయాలకంటే పేద ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు.

అవ్వాతాతలకు 4 వేల పింఛన్ రావాలని, వడ్లకు మొక్కజొన్నకు 500 బోనస్ ఇవ్వాలని, రైతుబంధు 15 వేలు వేయాలని డిమాండ్ చేశారు. ఇవేవీ తాము కొత్తగా అడుగుతున్న డిమాండ్లు కావని కాంగ్రెస్ నేతలే స్వయంగా బాండు పేపర్లు రాసిచ్చినవి చెప్పారు. వంద రోజుల్లోగా వీటికి చట్టబద్ధత కల్పిస్తామని చెప్పారని గుర్తు చేశారు. “ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేయించే బాధ్యత మాది అని సోనియాంగాంధీ రాష్ట్ర ప్రజలకు లేఖ రాశారు. డిసెంబర్ 9న రుణమాఫీపై తొలి సంతకం చేస్తామని మాట తప్పినందుకు క్షమాపణ చెప్పాలి.

ఆగస్ట్ 15 తేదీ లోపనైనా అని హామీలు అమలు చేస్తే సంతోషం. నా ఒక్కడి ఎమ్మెల్యే పదవికంటే 4 వేల ఆసరా పింఛన్, 4 వేల నిరుద్యోగ భృతి, మహిళకు 2500 రావడం, 2 లక్షల రుణామాఫీ జరగడం ముఖ్యం. నేను ఐదేళ్లు పదవిలో లేకపోయినా రాష్ట్ర ప్రజలకు మేలు జరిగితే అంతకంటే సంతోషమేముంది” అని హరీష్ రావు అన్నారు. తాను స్పీకర్



ఫార్మాట్లోనూ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, రాజీనామా పత్రాన్ని తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టుల చేతుల్లో పెడుతున్నానని చెప్పారు.

“కాంగ్రెస్ హామీలు నిజమైతే, రేవంత్ భేషజం వల్ల గన్ పార్కుకు రావడానికి ఇష్టం లేకపోతే ఆయన పీఏ ద్వారా లేకపోతే సిబ్బంది ద్వారా పంపండి. స్తూపం వద్ద పూలు పెట్టడానికి ఆయనకు ఇష్టం లేకపోవచ్చు. రేవంత్ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరుతున్నా. మీ 6 గ్యారంటీలు 13 హామీలను అమలు చేయాలని కోరుతున్నాను. జర్నలిస్టుల చేతుల్లో రాజీనామా లేఖ పెట్టి వెళ్తున్నాను. రేవంత్ హామీలను అమలు చేస్తే నా లేఖను వాళ్లు స్పీకర్‌కు ఇస్తారు. ఆయన ఇస్తారో ఇవ్వరో ఆయన విజ్ఞతకు వదిలిలేస్తున్నాను. రేవంత్ రాజీనామా పత్రాన్ని ఇవ్వకపోతే దేవుళ్ల పేర్ల మీద మళ్లీ మోసం చేస్తారని భావించాల్సి ఉంటుంది” అని హరీష్ రావు అన్నారు.

జగన్ గులకరాయి దెబ్బకు

## 13 రోజులైనా ఊడని ప్లాస్టర్

- గులకరాయి తగిలి 13 రోజులు... ప్లాస్టర్ తియ్యకుండా ఐప్యాక్ సూచనలతో జగన్ నాటకాలు
- ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడానికి జగన్ డ్రామాలు
- మూడు రోజులకు తియ్యాల్సిన ప్లాస్టర్ ను అలాగే ఉంచుకుని ప్రచారం
- సెప్టిక్ అవుతుదంటున్న డాక్టర్లు... అయినా నాకు ఓట్లే ముఖ్యమంటున్న జగన్
- మహిళలకు పెద్దాపరేషన్ చేసినా.. వారానికే కుట్లు ఊడతీస్తారు
- గొడ్డలి వేటు సూత్రధారి అమాయకుడని అనడం రాష్ట్ర ప్రజలను వంచించడమే
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

మంగళగిరి,మహానాడు:

అధికార దాహంతో ఏదోరకంగా ప్రజలను మభ్యపెట్టి మాయ చేసి ఓట్లు దండుకోవడానికి జగన్ తాపత్రయ పడుతున్నాడు. అందులో భాగంగా ప్లాస్టర్ డ్రామాకు తెరతీసి జగన్ రెడ్డి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

గులకరాయి డ్రామాలో భాగంగా 13వ తారీఖున చిన్న దెబ్బ తగిలితే ఇంకా జగన్ రెడ్డి ప్లాస్టర్ తియ్యలేదు. ఐప్యాక్ సూచనలతో ప్లాస్టర్ అడ్డుపెట్టుకుని ఓట్లు దండుకోవాలని జగన్ జగన్నాటకానికి తెరలేపారు. ప్లాస్టర్‌డ్రామాలతో ప్రజ లను అమాయకులను చేయాలనుకుంటే ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరు. చిన్నప్పుడు జగన్ రెడ్డి నాటకాలు వేశారో లేదో కాని ఇప్పుడు మాత్రం ప్లాస్టర్‌తో డ్రామాలు ఆడుతున్నారు. మూడు రోజులుకే తీసేయాల్సిన ప్లాస్టర్ ను ఇంకా తియ్యడంలేదు. అది అలాగే ఉంటే సెప్టిక్ అవుతందని డాక్టర్లు అంటున్నారు. అయినా జగన్ రెడ్డి మాత్రం ఓట్లే ముఖ్యమంటూ తిరుగుతున్నాడు. జగన్ రెడ్డి ఇకనైనా ఆ ప్లాస్టర్ డ్రామాను ఆపితే మేలు. మహిళలకు పెద్దాపరేషన్ చేసినా.. వారానికే కుట్లు ఊడతీస్తారు... జగన్ గులకరాయి దెబ్బకు మాత్రం 13 రోజులైనా ప్లాస్టర్ ఊడలేదు. తాను ఏది చెబితే అది జనాలు నమ్ముతారని జగన్ రెడ్డి అనుకోవడం పొరపాటు.

ఐదేళ్లు ఎంపీగా పోటీచేసిన అవినాష్ రెడ్డి చిన్న బాలుడు అనడంలో జగన్ ఔచిత్యమేమిటి? అమాయకుడనడంలో అర్థం ఏమిటి? గొడ్డలి వేటు ఘటనలో సూత్రదారిని అమాయకుడని చెప్పడంలో మీ ఉద్దేశం ఏంటి? రాష్ట్ర ప్రజలు అమాయకులు అనా మీ ఉద్దేశం? అతను అమాయకుడు అంటే రాష్ట్ర ప్రజ లను కించపరచడమే. కడప పార్లెమెంట్ ఓటర్లను అవ



మానించడమే.

సీబీఐ దర్యాప్తు తప్పు... మా తమ్ముడు నిప్పు అని జగన్ రెడ్డి చెప్పాలి. జగన్ రెడ్డిపై కూడా సీఐబీ 11 ఛార్జ్ సీట్లు వేసింది. కాలం కలిసి వచ్చి ముఖ్యమంత్రిత్వాన్ని అడ్డు పెట్టుకోని కోర్టులకు హాజరు కాలేదు. లేదంటే ఈపాటికే మీ సంగతి తేలిపోయేది. చట్టాన్ని గౌరవించి కోర్టులకు హాజరు అయ్యి ఉంటే. లోనో బయటో అనేది తేలిసిపోయేది.

మీ తమ్ముడు బాలుడు అన్నారు. మీ తమ్ముడు అమాయ కుడు అన్నారు. మరి మీపై ఉన్న 11 ఛార్జ్ షీట్ లపై నోరు మెదపరే. నేను కూడా అమాయకున్ని, నేను కూడా బాలున్ని అని చెప్పరే. ఇంకా ఎంత కాలం రాష్ట్ర ప్రజలను మోసగి స్తారు. ఇంక ఎంత కాలం నటిస్తారు. మీ వేషధారణతో, మీ మాయ మాటలతో ఇంక ఎంత కాలం రాష్ట్ర ప్రజలను భ్రమలో పెడతారు. ఇకనైనా మీ డ్రామాలను ఆపాలి.

మీ బాబాయి ఎలా హత్య చేయబడ్డారో రాష్ట్ర ప్రజలకు తెలుసు. ఇప్పుడు మీ తమ్ముడు అమాయకుడు, చిన్న బాలుడు అంటే ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరు. కడప ప్రజలు అసలే నమ్మరు. జగన్ రెడ్డి పెద్ద వేషధారి. మోసపు మాటలు చెప్ప డంలో దిట్ట. అబద్దాలు ఆడటంలో ఆరితేరారు. అవినీష్ రెడ్డి అమాయకుడు అని జగన్ రెడ్డి చెబుతుంటే. సీబీఐ ఎందుకు సైలెంట్‌గా ఉంది. వివేకా కేసులో సుత్రధారి అతడేనని.. అతను అమాయకుడు కాదని సీబీఐనే ప్రజలకు తెలియజేల్సిన అవసరం ఉంది.

## అబద్ధాలతో మళ్లీ జగన్ మోసం

- చిత్తు చిత్తుగా ఓడించడం ఖాయం
- పల్నాడు టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట, మహానాడు:

నరసరావుపేట టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో శుక్రవారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ విలేఖరుల సమా వేశం నిర్వహించారు. ఐదేళ్ల క్రితం జగన్ ఏ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చాడో ఇప్పుడు కూడా అవే అబద్ధాలు చెబుతున్నాడు. ఇచ్చిన హామీ లను నెరవేర్చలేదు. రాష్ట్రంలో ప్రజలను అరాచకాలతో ఇబ్బందులు పెట్టారు. బటన్ నొక్కుడు అంటూ వైసీపీ ప్రభుత్వం దోపిడీ వ్యవస్థలను తీసుకువచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాయి. ఈ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిం చడంలో విఫలమయ్యారు..చదువుకున్న వాళ్లు పక్క రాష్ట్రాలకు



వలసలు పోతున్నారు. రైతాంగానికి చిత్తశుద్దితో నీళ్లు కూడా ఇవ్వని పరిస్థితులు ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడిరచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు...కూటమి అధికారం చేపట్టడం ఖాయమని స్పష్టం చేశారు.

## 17 వేల ఐసిఐసిఐ క్రెడిట్ కార్డులు బ్లాక్

- బ్యాంకు అంగీకారం

న్యూఢిల్లీ, మహానాడు: సాంకేతికత లోపం వల్ల దాదాపు 17 వేల క్రెడిట్ కార్డులు ప్రభావితమైనట్లు ఐసిఐసిఐ బ్యాంక్ అంగీకరించింది. అవి డిజిటల్ మాధ్యమాల్లో ఇతరుల ఖాతాలకు అనుసంధాన మైనట్లు తెలిపింది. అయితే, దీన్ని వెంటనే సవరించినట్లు బ్యాంకు తెలిపింది. ఇప్పటివరకు డేటాను దుర్వినియోగ పర్చినట్లు తమకు సమాచారం అందలేదని తెలిపింది. ఎవరైనా ఆర్థికంగా నష్టపోతే.. పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ప్రభావితమైన కార్డులన్నింటినీ బ్లాక్ చేసినట్లు వెల్లడించింది.



జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 27, ఏప్రిల్ 2024

## ఈటలదే గెలుపు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి జోస్యం



హైదరాబాద్, మహానాడు:

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి మరో బాంబు పేల్చారు. మల్కాజిగిరిలో బిజెపి అభ్యర్థి ఈటల రాజెందర్ గెలుస్తాడని సంచలన ప్రకటన చేశారు. మల్కాజిగిరి నియోజక వర్గంలో జరిగిన ఓ ఫంక్షన్‌లో ఈటల రాజెందర్, మల్లారెడ్డి కలుసుకున్నారు. అడిగి మరీ ఈటలతో ఫోటో దిగారు. తప్పక విజయం సాధిస్తారని దీవించారు.

మల్కాజిగిరిలో ఇంకెవరు గెలుస్తారు. నువ్వే గెలుస్తున్నవ్ అంటూ ఈటలను గట్టిగా హత్తుకున్నారు. ఈ పరిణామం బిఆర్ఎస్ వర్గాలను షాక్‌కు గురిచేసింది. మల్కాజిగిరి లోకసభ నియోజక వర్గంలోనే మల్లారెడ్డి, ఆయన అల్లుడు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. మల్కాజిగిరిలో మొతం ఏడు సీట్లు బిఆర్ఎస్ గెలుచుకుంది. అలాంటి చోట బిజెపి అభ్యర్థి గెలుస్తారని బహిరంగంగా ప్రకటించడం చర్చనీయాంశమైంది.

## శ్రీవారి కానుకలకు ఎట్టకేలకు మోక్షం!

- టిటీడీ అధికారుల ప్రయత్నం ఎట్టకేలకు ఫలించడంతో రద్దయిన 2 వేల నోటు మార్పిడికి ఆర్బిఐ క్లియరెన్స్

తిరుమల,మహానాడు:

తిరుమల శ్రీవారికి భక్తులు హుండీ ద్వారా భక్తితో సమర్పించిన 2 వేల రూపాయల నోట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2023 అక్టోబర్‌లో రద్దు చేయడంతో టిటిడి అధికారులు సకాలంలో 2000 రూపాయల నోట్లను మార్చుకోవడంలో మీనమేషాలు లెక్కించడంతో శ్రీవారి భక్తినిగా టీటీడీ అధికారులపై ఒత్తిడి తీసుకురావడం,కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతో పాత నోట్ల మార్పిడికి దైవానుగ్రహంతో ఎట్టకేలకు అంగీకరించడం శుభ పరిణామం అని సహృదయంతో స్పందించిన ఆర్బిఐ,టిటిడి అధికారులకు శ్రీవారి భక్తునిగా నవీన్ కృతజ్ఞతలు తెలియజేశారు!

శ్రీవారికి భక్తులు సమర్పించే ఫారిన్ కరెన్సీ,విలువైన నాణేలను సైతం టీటీడీ ఫైనాన్స్ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు ఆర్బీఐ ద్వారా మార్చుకొని శ్రీవారి భక్తుల సౌకర్యార్థం సద్వినియోగం చేసుకోవాలని నవీన్ సూచించారు!

2023 అక్టోబర్ 7వ తేది నుంచి 2 వేల రూపాయల నోట్లను రిజర్వ్ బ్యాంక్ రద్దు చేసిన తరువాత కూడా శ్రీవారి హుండిలో 2 వేల రూపాయల నోట్లును భక్తులు సమర్పించడంతో టిటిడి అధికారులు ఆర్బిఐ అనుమతి కోసం సుదీర్ఘకాలం ఎదురు చూడటం ఎట్టకేలకు ఆమోద ముద్ర లభించడం జరిగిందన్నారు!

టిటిడి అధికారులు 2023 అక్టోబర్ 8వ తేది నుండి 2024 మార్చి 22 వ తేది వరకు మొదటి విడతలో సుమారు 3 కోట్ల 20 లక్షల రుపాయలు విలువ చేసే 2 వేల రూపాయల నోట్లను మార్పిడి చేసుకోవడం దైవానుగ్రహం అన్నారు!

తిరుమల శ్రీవారికి భక్తులు సమర్పించిన రద్దు చేసిన 2000 రూపాయల నోట్ల మార్పిడి విషయంలో శ్రీవారి భక్తులతో పాటు ఎలక్ట్రానిక్ ప్రింట్ సోషల్ మీడియా చూపించిన చొరవ అభినందనీయమన్నారు!

## భారతమ్మ పసుపు చీరలు వేసుకోదా?

- చెల్లి దుస్తులపై వ్యాఖ్యలు సిగ్గుచేటు
- తండ్రిని చంపారన్న రిలయన్స్ కుటుంబానికి రాజ్యసభ ఇవ్వలేదా?
- స్వలాభం కోసం వైఎస్ పేరును సీబీఐ కేసులో చేర్చలేదా?
- అవినాష్‌ను వెనకేసుకు రావడం విడ్డూరం
- జగన్ వ్యాఖ్యలపై బీటెక్ రవి రియాక్షన్



పులివెందుల, మహానాడు:

పులివెందులలో జగన్ వ్యాఖ్యలపై శుక్రవారం విలేఖరుల సమావేశంలో టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి స్పందించారు. పేదవాడికి పెతందారుడికి పోటీ అన్న జగన్ అఫిడవిట్‌లో రూ.750 కోట్లు చూపించాడు...నా ఆస్తులు రూ.70 లక్షలు..ఎవరు పెత్తందారులని ప్రశ్నించారు. చెల్లెలిపై వ్యక్తిగతంగా వారు వేసుకున్న దుస్తులపై కూడా మాట్లాడం సిగ్గుచేటు.. పసుపు దుస్తులు భారతి వేసుకోవడం లేదా అని ప్రశ్నించారు. తండ్రిని చంపారు అన్న రిలయన్స్ కుటుంబానికి రాజ్యసభ ఇవ్వలేదా? తన స్వలాభం కోసం తండ్రి పేరు సీబీఐ కేసులో వేయించలేదా? సమాధానం చెప్పాలని కోరారు. సభ్యత, సంస్కారం ఉంది కాబట్టే వివేకా వ్యక్తిగత జీవితంపై మాట్లాడటం లేదని, జగన్ నామినేషన్ సభ అట్టర్ ఫ్లాప్ అయింద న్నారు. సీబీఐ కేసులో ఉన్న అవినాష్ రెడ్డిని జగన్ వెనుకేసుకుని రావటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు.

## రేవంత్‌రెడ్డికి 'కమ్మ'టి షాక్

(మొదటిపేజీ తరువాయి..)

మర్చిపోయారా? చంద్రబాబు నాయుడు, రామోజీరావు, రాధాకృష్ణ దన్నుతో ఈ స్థాయికి వచ్చిన రేవంత్‌కు, కమ్మలు ఎంపీకి పనికారన్న భావనతో ఉంటే మేం కూడా ఎన్నికల్లో సత్తా చూపిస్తామ"ని హెచ్చరించారు. కమ్మవర్గం బలం ఉన్న ఖమ్మం సీటును కమ్మకు ఇవ్వకుండా కుట్ర చేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ మేరకు కమ్మసమాజం పేరిట విడుదల చేసిన లేఖ రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. కమ్మ సమాజం బహిరంగ లేఖ పూర్తి పాఠమిదీ..

సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ కమ్మ కుల సమాజం బహిరంగ లేఖ!

తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రేవంత్ రెడ్డి గారు ఈ కింది విషయాల పై సమాధానం ఇవ్వవలసిందిగా తెలంగాణ కమ్మ కులం డిమాండ్ చేస్తుంది.

తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా సామాజికంగా కమ్మలు అత్యంత ప్రభావితమైనటువంటి వర్గమని మీరు భావించట్లేదా?

మీ రాజకీయ ఉన్నత స్థితికి పునాది వేసింది కమ్మ కులస్తులు కాదా? నారా చంద్రబాబు నాయుడు చేతి చలవతో మీరు కమ్మలను వాడుకొని ఈ స్థితికి వచ్చారని మరిచిపోయారా?

బీసీ బిడ్డల త్యాగాలకు బలోపేతమైన తెలుగుదేశం పార్టీకి నిన్ను అధ్యక్షుడిగా చేసింది ఎవరు?

ఈనాడు అధినేత చెరుకూరి రామోజీరావు, ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ ఇతర కమ్మ మీడియా సంస్థల దన్నుతో, మీరు తెలంగాణ రాష్ట్రంలో ఒక బలమైన నాయకుడిగా ఎదిగింది వాస్తవం కాదా?

నువ్వు పీసీసీ అధ్యక్షుడైతే మొట్టమొదట అక్కున చేర్చుకుంది మా నాయకురాలు, ఎంపీ రేణుక చౌదరి కాదా?

అమాయక తెలంగాణ కమ్మవారు మీలో చంద్రబాబు నాయుడుని చూసుకున్నది వాస్తవం కాదా?

తెలంగాణలోని 119 నియోజకవర్గాలలో 37 అసెంబ్లీ నియోజకవర్గాలను కమ్మ కులం ప్రభావితం చేస్తుందనే విషయం మీకు తెలియదా లేదా తెలిసి నటిస్తున్నారా?

గత అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలలో ఉన్న కమ్మలు గుండు గుత్తగా మీకు ఓట్లు వేసిన విషయం మరచిపోయారా? ఆ దన్నుతోనే మీరు ముఖ్యమంత్రి అయ్యారు అనే వాస్తవాన్ని అటకెక్కించారా?

ఎన్నికలు కాగానే నీ కులానికి మూడు మంత్రి పదవులు, 14 కార్పొరేషన్లు, 17 మంది అధికారులకు అత్యంత కీలకమైన పోస్టులు ఇచ్చింది వాస్తవం కాదా?

అన్ని కులాలకు కార్పొరేషన్లు ప్రకటించి కమ్మలను పక్కన పెడితే, మా మా సామాజిక వర్గంలో పెల్లుబికిన అసంతృప్తిని చూసి కమ్మలకు మరల కార్పొరేషన్ ముష్టిగా వేసినటువంటి చరిత్ర మీది కాదా?

తెలంగాణలోని10 ఉమ్మడి జిల్లాలలో ఖమ్మం జిల్లా కమ్మలకు అత్యంత బలమైన జిల్లా అనే విషయం మీకు తెలియదా?

పార్లమెంట్ ఎన్నికలలో నీ రెడ్డి కులానికి ఉన్న 17 సీట్లలో , ఏడు సీట్లను కేటాయించి నీ కుల పక్షపాతాన్ని నిరూపించుకున్నది వాస్తవం కాదా?

రాష్ట్రంలో ఉన్న బలమైన కమ్మ కులం ఒక్క పార్లమెంటు సీటుకు కూడా అర్హులు కాదా?

ఖమ్మం, చేవెళ్ల, మల్కాజిగిరి లాంటి ఒక్క సీట్లో కూడా పోటీకి మా కులం నుండి అభ్యర్థులు దొరకలేదా? లేదా నీ కుల పెత్తనాన్ని మా మీద రుద్దాలని నిర్ణయం తీసుకున్నావా?

నీ కులానికి చెందిన నీ శత్రువు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వియ్యంకుడే కాకుండా నటుడు దగ్గుబాటి వెంకటేష్ వియ్యంకుడు అయిన రఘురాం రెడ్డికి ఖమ్మం ఎంపీ సీటు ఇవ్వడానికి ఇష్టపడ్డావు. కానీ నీకు రాజకీయంగా, వ్యక్తిగతంగా ఔన్నత్యాన్ని ఇచ్చిన కమ్మకులాన్ని పక్కన పెట్టడాన్ని మాకులం జీర్ణించుకోలేక పోతుంది.

రాష్ట్రంలో బలమైన ఓటు బ్యాంకు, ఆర్థిక పునాదులు కలిగిన మా కమ్మ కులం రాబోయే ఎన్నికలలో నీవు నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలో ఒక్కసారి పబ్లిక్ గా చెప్పే దమ్ము నీకు ఉందా?.

మాకు ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని రాబోయే ఎన్నికల్లో, నీవు నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘోరి కట్టడం మా ఆశయం అని తెలుసుకో రేవంత్ రెడ్డి.

జై కమ్మ .... జై ఎన్టీఆర్

## వీవీ ప్యాట్లపై సుప్రీం కోర్టు తీర్పు

న్యూఢిల్లీ,మహానాడు



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో 100 శాతం వీవీ ప్యాట్ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న పిటిషన్లపై సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది.. ఇందుకు సంబంధించి దాఖలైన పిటిషన్లను అన్నింటిని కొట్టి వేస్తున్నట్లు సుప్రీం స్పష్టం చేసింది. ఏప్రిల్ 24న వాదనల నేపథ్యంలో.. సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ప్రక్రియను నియంత్రించే అధికారం తమకు లేదని పేర్కొంటూ తీర్పు రిజర్వ్ చేసింది.. తాజాగా, శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది..

## భువనేశ్వరి ఆడియో డీప్ ఫేక్

- ఏమి బతుకు జగన్ నీది?
- టీడీపీ

మంగళగిరి, మహానాడు

నారా భువనేశ్వరి దళితులను తిట్టినట్లు వైరలవుతున్న వీడియోపై టీడీపీ మండిపడింది. నాడు ఇంటెలిజెన్స్ రిపోర్ట్ అంటూ ఫేక్. నేడు భువనేశ్వరి ఆడియోను డీప్ ఫేక్ చేశారు. జగన్ రెడ్డి.. భువనేశ్వరి అంటే ఎందుకు నీకంత కడుపు మంట? అసెంబ్లీలో బూతులు తిట్టించి నవ్వుకున్నావ్. ఇప్పుడు ఆమె ఆడియోను ఫేక్ చేశావ్. ఆడవాళ్లను అడ్డు పెట్టుకుని, ఓట్ల కోసం ఇంతగా దిగజారతావా? ఏమి బతుకు జగన్ నీది?' అంటూ టీడీపీ ట్వీట్ చేసింది.

## మంగళగిరి వైకాపాకు షాక్

- వైసీపీ నేత టిడిపిలో చేరిక



అమరావతి,

మంగళగిరి సమగ్రాభివృద్ధికి కలిసిరావాలన్నా యువ నేత నారా లోకేష్ పిలుపునకు పెద్దఎత్తున స్పందన లభిస్తోంది. ఉండవల్లిలోని నివాసంలో యువనేత సమక్షంలో మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు వకుళాదేవి టీడీపీలో చేరారు.

ఉదయం మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలుగా తన పదవికి, వైఎస్ఆర్సిపీ పార్టీకి రాజీనామా చేసిన వకుళా దేవి టిడిపిలో చేరారు. నియోజకవర్గంలో నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక సంక్షేమ కార్యక్రమాలు, స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు తమ కాళ్ల పై తాము నిలబడేందుకు లోకేష్ ఇచ్చిన సహకారం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఆమె అన్నారు.

మంగళగిరి అభివృద్ధి నారా లోకేష్ తోనే సాధ్యం అని బలంగా నమ్మి తన పదవికి, వైకాపాకు రాజీనామా చేసినట్టు ఆమె ప్రకటించారు. ఆమెకు పసుపు కండువా కప్పిన లోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ.. మంగళగిరి ప్రజలకు సేవ చేసేందుకు ఇక్కడకు వచ్చానని, పేదరికం లేని మంగళగిరిగా తయారుచేయడమే తన లక్ష్యమన్నారు. దేశంలోనే అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా నియోజక వర్గాన్ని తీర్చిదిద్దుతానని, అందరూ కలసికట్టుగా పనిచేసే తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి టౌన్ అధ్యక్షులు దామర్ల రాజు పాల్గొన్నారు.

## ఏపీ కోసం సుజనా సైనికుడిలా పని చేశారు

- విజయవాడ పశ్చిమలో సుజనాకు రికార్డు మెజారిటీ ఖాయం
- సుజనాపై పీయూష్ గోయల్ ప్రశంసలు



విజయవాడ,మహానాడు:

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి రికార్డు మెజారిటీతో గెలవడం ఖాయమని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ జోస్యం చెప్పారు. సుజనా చౌదరి తనకు మంచి మిత్రులని, తామిద్దరం 2010లో ఒకేసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టామని గుర్తు చేసుకున్నారు. మోదీ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా ఏపీ ప్రజల కోసం సుజనా చౌదరి సైనికుడిలా పని చేశారని, ఏపీ భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించారని ప్రశంసించారు.

సుజనా తెలివైన, సున్నితమైన నేత అని జాతీయ ప్రయోజనాలే కాకుండా ఏపీ కోసం నిరంతరం శ్రమించిన నేత అని కొనియాడారు. విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో సుజనాకు రికార్డు స్థాయి మెజారిటీ ఖాయమని జోస్యం చెప్పారు. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారం చేపట్ట బోతోందని, సుజనా ప్రజలకు మరింత సేవ చేస్తారని అన్నారు. కళ తప్పిన ఏపీకి చంద్రబాబు-పవన్-బీజేపీ నేతలు తిరిగి వెలుగులు తెస్తారని ధీమాగా చెప్పారు.



### జగన్ మళ్లీ రాడని నమ్మకం కలిగితేనే

## పరిశ్రమల రాక!

- విధ్వంసక పాలనతో పారిశ్రామికవేత్తల్లో భయాందోళనలు
- వాహనాలపై దేశంలోనే తక్కువ పన్నులు ఉండేలా చేస్తాం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్



మంగళగిరి:

రాష్ట్రంలో అయిదేళ్ల జగన్ విధ్వంసక పాలనతో ఎపి బ్రాండ్ దెబ్బతింది, పారిశ్రామికవేత్తలు భయాందోళనలతో ఉన్నారు, జగన్ మళ్లీ రాడని నమ్మకం కలిగితేనే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా కృష్ణాయపాలెం ప్రజలతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మట్టి, ఇసుక, మద్యం ద్వారా లక్షలకోట్లు దోచుకున్నాడు కాబట్టే జగన్ పరదాలు కట్టుకుని తిరుగుతున్నాడు. మేం నిప్పులాగా బతికాం, ఎవరికీ భయపడాల్సిన పనిలేదు. ప్రజాప్రభుత్వం వచ్చాక నిత్యం ప్రజల్లోని ఉంటూ వారికి జవాబుదారీగా ఉంటాం. వైసిపి ప్రభుత్వం అమరావతి పనులు కొనసాగించి ఉంటే లక్షమందికి ఉపాధి అవకాశాలు లభించేవి. అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభిస్తాం. మద్యపాన నిషేధం చేశాక ఓట్లు అడుగు తానన్న జగన్ జె-బ్రాండ్ల మద్యాన్ని తెచ్చి అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నాడు. మేం అధికారంలోకి వచ్చాక మద్యం దుకాణాలను తగ్గించి మద్య నియంత్రణ చేస్తాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో వాహనాలపై గ్రీన్ ట్యాక్స్ తదితర పన్నులతో రవాణారంగాన్నినిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనాలకు దేశం మొత్తమ్మీద అతితక్కువ పన్నులు ఉండేలా చర్యలు తీసుకుంటాం. రాబోయే అయిదేళ్లలో పద్ధతి ప్రకారం ప్రభుత్వోద్యోగాలన్నీ భర్తీచేస్తాం, పరిశ్రమలను రప్పించడం ద్వారా ప్రైవేటు రంగంలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అయిదేళ్లలో 30లక్షల ఇళ్లు కడతానన్న జగన్ 3వేలఇళ్లు కూడా కట్టలేకపోయారు. గత ఎన్నికలపుడు టిడ్కో ఇళ్లను ఉచితంగా ఇస్తానన్న జగన్ అధికారంలోకి వచ్చాక కక్షపూరితంగా వ్యవహరించాడు.

గత ప్రభుత్వం 90శాతం పూర్తిచేయయగా, మిగిలిన 10శాతం పూర్తిచేసి ఇవ్వకపోవడంతో అద్దెలు వడ్డీభారంతో పేదలు ఇబ్బంది పడుతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో గృహసముదాయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పేదలకు అందజేస్తాం. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ శవరాజకీయాలు చేయడం జగన్ కు అలవాటుగా మారింది. 2014లో తండ్రిశవం, 2019లో బాబాయి శవంతో రాజకీయం చేశాడు. ఈసారి పెన్షన్లు ఇవ్వకుండా 32మంది వృద్ధులను చంపేసి వారి శవాలతో రాజకీయం చేయాలని ప్రయత్నించాడు. ఏంచేసినా ఇక ప్రజలు ఆయనను నమ్మే పరిస్థితుల్లో లేరు. జగన్ పనైపోయింది, ఆయన శాశ్వతంగా తాడేపల్లి ప్యాలెస్ కే పరిమితం కావడం ఖాయమని లోకేష్ చెప్పారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 27, ఏప్రిల్ 2024

- చెవిరెడ్డి, ఏయూ వైస్ ఛాన్సలర్‌పై చర్యలు తీసుకోండి
- ప్రతినియోజకవర్గంలో ఫెసిలియేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలి
- ఫారం-12, పోస్టల్ బ్యాలెట్ పత్రాల సమర్పణ తేదీని పొడిగించాలి
- ఈసీకి టీడీపీ నేతలు దేవినేని ఉమ, పరుచూరి అశోక్‌బాబు వినతి



## ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునేలా చూడండి

**అమరావతి, మహానాడు:**
ప్రభుత్వ ఉద్యోగుల ఫారం-12 పత్రాల సమర్పణ తేదీని పొడిగించాలని, ప్రతి ఒక్క ఉద్యోగి వారి ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు కోరారు. ఎన్నికల అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న అధికార వైసీపీ నాయకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డిలపై కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఈసీకి ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

**చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆంధ్రా యూనివర్సిటీ వీసీపై చర్యలు తీసుకోవాలి : మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

నామినేషన్ వేయడానికి వెళ్లిన మహిళా అధికారిణి బెదిరించిన ఒంగోలు పార్లమెంటు వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నోటికి హద్దుఅదుపు లేకుండా మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని, ఆర్వో, మహిళా రిటర్నింగ్ ఆఫీసర్, తహసీల్దారుపై మీకు ఇంకా సర్వీస్ ఉంది.. కేసులు ఎదుర్కోవాల్సి వస్తుంది.. కోర్టులు చుట్టూ తిరగాల్సి వస్తుందంటూ బరితెగించి బెదిరించారని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులపై చాలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడిన ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డిపై ఇప్పటికే ఎన్నో సార్లు ఫిర్యాదులు చేశాం. ఈయ చేసిన ఘనకార్యాలకు మూడోసారి వైసీపీ ప్రభుత్వం ఆంధ్రా యూనివర్సిటీ వీసీగా నియమించారు. పిల్లలకు చదువు చెప్పాల్సిన ఆయన విద్యార్థులతో వైసీపీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తుంటాడు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా అచీవర్స్ డే సమావేశం నిర్వహించారు. 800 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులను సమావేశానికి హాజరుకావాలని నోటీసులు పంపించారు. గతంలో కూడా సర్వేల పేరుతో పిల్లలను గ్రామాల్లోకి పంపినట్లు ఇతనిపై చాలా ఫిర్యాదులు ఉన్నాయి. ఆయనపైనా చర్యలు తీసుకోవాలని మరో ఫిర్యాదు చేశాం.

**ఫారం-12పై అవగాహన కల్పించండి : ఎమ్మెల్సీ అశోక్‌బాబు**

ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ పత్రాల సమర్పణ ప్రక్రియ 26వ తేదీతో ముగియనుంది. అనేక విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈ సమాచారం అందనందున తేదీ పొడిగించాలని ఎన్నికల కమిషన్‌ను కోరాం. నోడల్ ఆఫీసర్ల గురించి కూడా అనేక మంది ఉద్యోగులకు వారు ఎవరో కూడా తెలియదు. 25 జిల్లాలకు నియమించిన నోడల్ ఆఫీసర్ల పేర్లు, అడ్రస్‌లు, ఫోన్ నెంబర్లు వెబ్‌సైట్‌లో పెట్టాలి. నోడల్ ఆఫీసర్ల నియామకం గురించి పత్రికా ప్రకటన కూడా విడుదల చేయాలని ఎన్నికల కమిషన్‌ను కోరాం. పోలీసుశాఖలోని ఉద్యోగులకు ఫారం-12 ఇచ్చి పోస్టల్ బ్యాలెట్ సేవలను కల్పించా లి. నాన్ గవర్నమెంట్ సర్వీస్‌లో పనిచేస్తున్న డ్రైవర్లు, ఈవీఎం మెకానిక్‌లు, వీడియో గ్రాఫర్లు వంటి వారిని ఇంతవరకు నియమించుకోలేదు. వీరిని నియమించుకున్న రోజు నాటికి ఫారం-12 పత్రాల సమర్పణ ముగిస్తే వారు తమ ఓటును వినియోగించుకోలేరు. దీనిపై కూడా సమీక్షించాలని ఈసీని కోరాం. పీవోలు, ఏపీవోలకు ట్రైనింగ్ సెంటర్‌లోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకుంటారు. మిగిలిన పోలింగ్ అధికారులకు కూడా జిల్లాకు ఒకటి కాకుండా ప్రతి నియోజకవర్గానికి ఒక ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి. మొత్తం 6 లక్షల వరకు ఫారం-12 పత్రాలు ఇవ్వాల్సి ఉంది. పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన లేక గతంలో వేల ఓట్లు చెల్లకుండా పోయాయి. ఇప్పుడు ప్రతి ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన కల్పించి వారి ఓటు చెల్లేలా చూడాలని ఎన్నికల కమిషన్‌ను కోరాం. తప్పకుండా ఈ విషయాలపై కేంద్ర ఎన్నికల సంఘంతో సమీక్షించి నిర్ణయాలు తీసుకుంటా మని సానుకూలంగా స్పందించారు. ఎన్నికల కమిషన్‌ను కలిసిన వారిలో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ, టీడీఎల్‌పీ నేత కోనేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మీలా కుంభకోణాలు చేయనందుకా చార్జిషీట్?

- ఈ ఎన్నికల్లో రేవంత్ గోల్‌మాల్ ఖాయం
- కాంగ్రెస్ చార్జిషీట్‌పై ఈటెల రాజేందర్ స్పందన

**వరంగల్, మహానాడు:**
బీజేపీ పదేళ్ల పాలనపై రేవంత్ విడుదల చేసిన చార్జిషీట్‌పై బీజేపీ నేత ఈటెల రాజేందర్ స్పందించారు. తెలంగాణ ప్రజలు మే 13న మీకు చార్జిషీటు పెట్టనున్నారు. చార్జిషీట్ విడు దల చేయాల్సింది మీరు కాదు..తెలంగాణ ప్రజలన్నారు. బీజేపీపై ఎందుకు చార్జిషీట్ వేస్తున్నా రో చెప్పాలని ప్రశ్నించారు. 370 ఆర్టికల్ రద్దు చేసి జమ్మూకాశ్మీర్‌లో శాంతి నెలకొల్పినం దుకా? రామమందిరం నిర్మించినందుకా? 4 కోట్ల ఇళ్లు కట్టినందుకా? అని ప్రశ్నించారు. మీరు చార్జిషీట్ పెట్టాల్సింది కేసీఆర్ మీదని కౌంటర్ ఇచ్చారు. బీజేపీపై బోఫోర్స్ స్కాం లేనందుకా? కోల్ స్కాం లేనందుకా? 2జీ స్కాం లేనందుకా? ఎందుకు చార్జిషీట్ అని ప్రశ్నిం చారు. మోసపూరిత హామీలు ఇచ్చి అమలుచేయని మీరు సిగ్గులేకుండా మాట్లాడటం ఏమిటని అడిగారు. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, మహిళలకు రూ.2500, గొల్ల కురుమలకు 12 వేలు, కూలీలకు 12 వేలు ఇస్తామన్నారు... ఒక్కటన్నా ఇచ్చారా? తురుంఖాన్ అని చెప్పిన కేసీఆర్‌నే లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదు. నిరుద్యోగ భృతి



ఇవ్వలేకపోయారు. అవే చేయలేనప్పుడు రేవంత్‌రెడ్డి లక్ష కోట్ల విలువైన హామీలు ఎలా నెరవేరుస్తారు అని హితవుపలి కారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై సోయి లేకుండా హామీలు ఇచ్చి మనలను గోల్‌మాల్ చేసిన రేవంత్‌ను ఇప్పుడు గోల్‌మాల్ చేయాలని పిలుపునిచ్చారు. వరంగల్ గడ్డ మీద ఎగిరేది కాషాయ జెండా. 12 సీట్లు బీజేపీ గెలవబోతోంది. రేవంత్ నీ డబ్బు సంచులు, మద్యం సీసాలు, తాల్ బోల్ మాటలు చైతన్యవంతమైన ప్రజలను ఏమీ చేయలేవు. రాబోయే కాలంలో ఇక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసేది బీజేపీ అని స్పష్టం చేశారు.

## సుబ్రహ్మణ్యేశ్వరుడిని దర్శించుకున్న హీరోయిన్

**అవనిగడ్డ, మహానాడు:**
అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవిలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ప్రముఖ హీరోయిన్, హీరో వరుణ్ సందేశ్ సతీమణి వృతిక షేర్ శుక్రవారం దర్శించుకు న్నారు. నాగుపాము పుట్టలో పాలు పోసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోపిదేవి గుడికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడు సాంబశివ రావు, ఫోనమాల నాగరాజు, లంకె రాజగోపాల్, కొల్లాటి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సుజనాచౌదరి విజయం కోసం మర్రి శశిధర్‌రెడ్డి ప్రచారం

**విజయవాడ,మహానాడు:**
పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనాచౌదరి విజయం కోసం శుక్రవారం 42వ డివిజన్‌లో మర్రి శశిధర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆయనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ ప్రచారంలో మాజీ కార్పొరేటర్ యదుపాటి.రామయ్య, ఎం.ఎస్.బేగ్ తదితరులు పాల్గొన్నారు.







## రైతుల నడ్డి విరిచిన సైకో ప్రభుత్వం పోవాలి

- పాడి పరిశ్రమను నాశనం చేశారు
- వైసీపీకి ఎందుకు ఓటేయాలో ఆలోచించండి
- దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:**
దర్శి మండలం చెరువుకొమ్ముపాలెం, పోతకమూరు, తూర్పు వీరాయపాలెంలో కూటమి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు లేవు...పాలకు మద్దతు ధర లేదు... నిత్యావసరాల ధరలు మాత్రం ఆకాశా న్ని అంటాయి... మరి ఎందుకు వైసీపీకి ఓటేయాలని ప్రశ్నించారు. మిరప పంటకు కనీసం మద్దతు ధర కూడా ఈ ప్రభుత్వం అందించలేకపోతుందని తెలిపారు. రైతుకు పెట్టుబడి లక్షల అవుతుంటే క్వింటా ధర కేవలం 15000 మాత్రమే వస్తుం దన్నారు. అదేవిధంగా వడ్ల ధరలు 1500 లోపు మాత్రమే ఉన్నాయన్నారు. మనం కొనాలంటే కొరివి...అమ్మాలంటే అడవి లాగా నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం ఆకాశాన్ని అంటాయని ధ్వజమెత్తారు. ఇక పాడి పరిశ్రమను ఈ వైసీపీ ప్రభుత్వం నాశనం చేసి అమూల్ డెయిరీకి పాలను ధారాదత్తం చేసి కనీస మద్దతు ధర లేకుండా నడ్డి విరిచారని విమర్శించారు. ఈ ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, చెరువుకొమ్ము పాలెం, పోతకమూరు, తూర్పు వీరాయపాలెం గ్రామాల టీడీపీ నాయకులు, మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





## పేదవర్గాల సంక్షేమమే చంద్రన్న ఆశయం

- సూపర్ 6 పథకాలతో కొండంత భరోసా
- దెందులూరు టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్
- ప్రచారంలో రైతుకూలీలతో మాటామంతీ

**దెందులూరు, మహానాడు:**
పేదవర్గాల సంక్షేమమే చంద్రన్న ఆశయం, బాబు సూపర్ 6 పథకాలతో ప్రతి పేద కుటుంబానికి కొండంత భరోసా అని దెందులూరు టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం దెందులూరు నియోజకవర్గంలో ఉదయం నుంచే ఆయన గ్రామాల్లో పర్యటించారు. ఉదయం పెదవేగి మండలం రామసింగ వరం, కూచింపూడి, న్యాయంపల్లి గ్రామాల్లో ప్రచారం కొనసాగింది. గ్రామ గ్రామాన చింతమనేనికి ఘనస్వాగతం లభించింది. పొలం పనులు చేస్తున్న రైతు కూలీలతో చింతమ నేని ప్రభాకర్ మాట్లాడారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలు చింతమనేనికి చెప్పి వాపోయారు. వైసీపీ పాలనలో అభివృద్ధి నిలిచిపోయిందని, పరిపాలన చేతకాని జగన్ వల్ల రాష్ట్రం సర్వ నాశనం అయిందన్నారు. దాని ఫలితంగా ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ లక్షలాది మంది పేదల కుటుంబాలు ఈరోజు రోడ్డున పడ్డాయని తెలిపారు. మీ బిడ్డలకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు రావాలంటే టీడీపీ కూటమి అధికారంలోకి రావాలని, సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## పవర్ ప్రాజెక్టుల్లో అంతులేని దోపిడీ

- లక్షల ఎకరాల భూములు కొట్టేసేందుకు కుట్ర
- ఎన్నికల ముందు చీకటి జీవో విడుదల
- బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్

**విజయవాడ, మహానాడు:**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం విలేఖరుల సమావేశంలో బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ మాట్లాడారు. జగనన్న పాలనలో పవర్ ప్రాజెక్టుల ద్వారా అంతు లేనంత దోపిడీ జరిగిందని ఆరోపించారు. జగన్‌కు యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో అపరిమిత "యాక్సిస్", ఇండోసోల్‌తో అయినా "సోల్" ఉంది. యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 774.90 మెగావాట్ల పీపీఏ ప్రతిపాదనలను ఈఆర్సీ తిరస్కరించడాన్ని ఆహ్వానిస్తున్నాం. 774.90 మెగావాట్ల పీపీఏ రద్దు చేసినందున రాష్ట్రానికి 7300 కోట్లు నష్ట నివారణ జరిగిందని ఈఆర్సీ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం ప్రకారం నిబంధనలను అమలు చేయని ఈ సంస్థకు సంబంధించిన మొత్తం 4 వేల మెగావాట్ల ప్రాజెక్టులు రద్దు చేస్తే రాష్ట్రానికి 40,000 కోట్లు నష్ట నివారణ తథ్యమన్నారు.
774.90 మెగావాట్ల పీపీఏ రద్దు చేస్తే రాష్ట్రానికి 7300 కోట్లు నష్ట నివారణ జరిగితే 1672.80 మెగావాట్లకు యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ప్రభు త్వానికి వచ్చే కనీస నష్టం 16 వేల కోట్ల రూపాయల పైమాటే కాదా? అని ప్రశ్నించారు. 1672.80 మెగావాట్ల ప్రాజెక్టులను రద్దు చేయమని యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లిఖిత పూర్వకంగా కోరాయి కదా? అది నిజమా కాదా? అని ప్రశ్నించారు. 1672.80 మెగావాట్ల ప్రాజెక్టుల రద్దు కోరిన అనంతరం 200 కోట్ల బ్యాంకు గ్యారంటీని ఏపీ ట్రాన్స్‌కో నుంచి యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెనుకకు తీసుకు న్నదా, లేదా? అని ప్రశ్నించారు.

పవర్ ప్రాజెక్టుల పేరుతో 2.50 లక్షల ఎకరాల భూముల దోపిడీ

ఆగమేఘాల మీద ఎన్నికల ముందు ఫిబ్రవరి 6న జగనన్న క్యాబినెట్ ఇచ్చిన జీవో 19 అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ కోసం 2.50 లక్షల ఎకరాల రెవెన్యూ, అటవీ లేదా ప్రైవేట్ భూమి అవసరమన్న కంపెనీ ప్రతిపాదనకు ఈ జీవో అక్రమాలకు



నాంది అని పేర్కొన్నారు. నంద్యాల, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలో అటవీ, రెవెన్యూ, ప్రైవేట్ భూముల అన్యాక్రాంతానికి ఈ చీకటి జీవోను విడుదల చేసినట్లు ఆరోపించారు. ఈ భూములు లీజ్ అయితే ఒక ఎకరా రూ.31 వేలు లేదా కొనుగోలు అయితే రూ.5 లక్షలు అని ఒక వైపు తెలుపుతూనే, మరో వంక భూమి బదలాయింపు ధరలు "కాంపిటెంట్ అథారిటీ" ద్వారా నిర్ణయం తీసుకుంటాం అన్న మాటల వెనుక చీకటి చట్టం "ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను ఇండోసోల్, యాక్సిస్ ఎనర్జీస్ లాంటి అస్మదీయ కంపెనీలకు ప్రభుత్వం, అటవీ, ప్రైవేట్ భూములు తాము అనుకున్న ధరలకు కొట్టేయాలన్న దుష్ట పన్నాగ మని వివరించారు. ఇండోసోల్ కోసం నెడ్‌క్యాప్ నవంబరు 27, 2023న రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఫర్ ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌కు లేఖ రాస్తూ, కేంద్రప్రభుత్వం సంస్థ అయిన సెంట్రల్ ట్రాన్సిషన్ యుటిలిటీ అఫ్ ఇండియా లిమిటెడ్ ద్వారా కనెక్టివిటీ కోసం ప్రత్యేకమైన ఎలక్ట్రిసిటీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభించామని అభ్యర్థించారు.. మరి ఈ ఏర్పాటుకు అవసరమైన వ్యయం బాధ్యత ఎవరిదో అర్థం కాని పరిస్థితి ఇందులో దాగుందన్నారు. ఈ దోపిడీని ప్రజలు గమనించాలని కోరారు.

# అమరావతి

కృష్ణా, గుంటూరు



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 27, ఏప్రిల్ 2024








## సత్తెనపల్లి పట్టణంలో శాశ్వత తాగునీటి సమస్య తొలగిస్తాం

- సైకో ప్రభుత్వానికి ఓటేసి మరోసారి మోసపోవద్దు
- కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:**

సత్తెనపల్లి పట్టణంలో తాగునీటి సమస్య తొలగిస్తామని కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారా యణ పేర్కొన్నారు. సత్తెనపల్లి పట్టణం 14వ వార్డులో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అట్టహాసంగా భారీ ర్యాలీతో పట్టణ కార్యకర్తలు స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ఇళ్ల పట్టాలు, సైడ్ డ్రైనేజీ, రోడ్లు తదితర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైకాపా ప్రభుత్వంలో పెరిగిన ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై పది లక్షల భారం మోపారు. సబ్‌ప్లాన్ నిధులు లక్షల కోట్లు దారి మళ్ళించారు. పది సార్లు కరెంటు చార్జీల బాదుడుతో ప్రజలపై 75 వేల కోట్ల భారం వేశారు. ఈ రాష్ట్రంలో ఎక్కడ తిరిగినా ఈ సైకో పాలనలో విధ్వంసం కనిపిస్తోందని, అభివృద్ధి కానరాడం లేదన్నారు. ఆయన సభల్లో చెప్పేవన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలన్నారు. త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

సత్తెనపల్లి పట్టణంలో కొంచెం కూడా అభివృద్ధి లేదని, కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని తెలిపారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థి బొల్లా తప్పుడు అఫిడవిట్

- అప్పుడు టెన్త్...ఇప్పుడు నిశాని...
- అభ్యర్థిత్వాన్ని తిరస్కరించాలని పిటిషన్

**వినుకొండ, మహానాడు:**

వైసీపీ అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు అభ్యర్థిత్వాన్ని తిరస్కరించాలని కోరుతూ శుక్రవారం న్యాయవాదులు మూర్తి, గోపి, జై భారత్ పార్టీ అభ్యర్థి చిరంజీవి నాయక్ వేర్వేరుగా కౌంటర్, అఫిడవిట్, పిటిషన్ దాఖలు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెదకూరపాడులో వైసీపీ అభ్యర్థిగా బొల్లా పోటీ చేసినప్పుడు డిగ్రీ చదివినట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారని, ఇప్పుడు వినుకొండలో నిశాని అని అఫిడవిట్



సమర్పించినట్లు తెలిపారు. ఇది అబద్ధపు సమా చారంతో కూడినదని తెలిపారు. ఆర్వో ప్రొసీజర్ పాటించాలని, లేకుంటే హైకోర్టుకు ఆశ్రయిస్తామని తెలిపారు.

## రాష్ట్రంలో వైసీపీ పనైపోయింది

- ఐప్యాక్ సర్వేలన్నీ బోగస్
- వారి ఫేక్ సర్వేలతో ప్రజల్ని, ఎమ్మెల్యేలనే కాకుండా ఆఖరికి ముఖ్యమంత్రిని కూడా మోసం చేసుకుని, ఊహల్లోకి వెళ్లిన దుస్థితి
- సిద్ధం సభలంటూ రూ. 700 కోట్లు ఖర్చు చేశారు
- గ్రాఫిక్స్తో ప్రజలను మోసం చేస్తున్నారు
- ఆఖరికి నామినేషన్‌లకు కూడా ప్రలోభాలతో జనాన్ని తరలించాల్సిన పరిస్థితి
- నేను ఏ రోజు వైసీపీని విమర్శించలేదు..
- నా జోలికి వస్తున్నారు
- నాపై అనవసరంగా వక్రీకరణ రాతలు రాస్తున్నారు
- ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.. నేను నా కష్టాన్ని నమ్ముకున్నాను
- పల్నాడులో టిడిపికి ఎక్కడ చూసినా జనం ప్రభంజనంలో వస్తున్నారు
- వైసీపీ మాదిరి ఎక్కడ ప్రలోభాలు పెట్టింది లేదు
- తనపై వస్తున్న అసత్య ప్రచారాలపై ఘాటుగా స్పందించిన లావు శ్రీకృష్ణదేవరాయలు
- రొంపిచర్ల మండలంలో పర్యటించిన శ్రీకృష్ణదేవరాయలు

**నరసరావుపేట,రొంపిచర్ల,మహానాడు:**

రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పని అయిపోయిందని, వారు చేసే అసత్య ప్రచారాల్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవ రాయలు విమర్శించారు. రెండు రోజుల నుంచి సోషల్ మీడియాలో తనపై వైసిపి చేస్తున్న అసత్య ప్రచారాల్ని ఘాటుగా ఖండించారు. రొంపిచర్లలో పర్యటిస్తున్న ఆయన ఒక ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు.



వైఎస్ఆర్సిపి సిద్ధం సభల నిర్వహణకు అక్షరాల రూ. 700 కోట్లు ఖర్చు చేసిందని, అయినా జనం రాక గ్రాఫిక్స్ లు పెట్టి ప్రజలను మాయ చేస్తున్నారని విమర్శించారు. వైఎస్ఆర్సిపి వారు నిర్వహించే ప్రతి సభలకు, ఆఖరికి నామినేషన్ కార్యక్రమాలకు కూడా ప్రలోభాలతో జనాన్ని తరలించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. వైసిపి కోసం పనిచేస్తున్న ఐ - ప్యాక్ టీం సర్వేలన్నీ భోగస్ అని, వాళ్ళు చేసే ప్రచారాలన్నీ అసత్య మేనని చురకలు అంటించారు. సర్వేలతో వారి ఎమ్మెల్యేల్ని, నాయకులను మోసం చేయడంతోనే పాటుగా ఆఖరికి ముఖ్య మంత్రిని కూడా ఊహల్లోకి తీసుకెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. నేను వైసీపీలో ఉన్నప్పటికీ నేను ఎవరి మీద విమర్శలు చేయలేదని, ఈరోజు నా జోలికి వస్తూ నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. నేను నా కష్టాన్ని నమ్ముకుని, పల్నాడు ప్రజల ఆశీస్సులతో ముందుకు వెళ్తున్నానని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గాలి టిడిపి వైపునకి తిరిగిందని, ఎక్కడ చూసినా సభలకు, కార్యక్రమాలకి స్వచ్ఛందంగా ప్రజలు తరలివస్తు న్నారని, వైసిపి మాదిరి ప్రలోభాలు ఎక్కడ గురి చేయట్లేదని పేర్కొన్నారు. రైతు ఒక పంట కోసం ఏ విధంగా కష్టపడ తాడో.. పల్నాడు కోసం, ప్రజల కోసం అంతే నేను కష్టపడు తున్నానని, ప్రజలు మావైపే ఉన్నారని గట్టిగా మాట్లాడారు. 13వ తేదీ వరకు ప్రతి టిడిపి కార్యకర్త, నాయకుడు కష్టపడుతూనే ఉండాలని.. ఎట్టి పరిస్థితిలో టిడిపి గెలుపు సాధిద్దాం అని పిలుపునిచ్చారు.



## జగన్ ప్రచార పిచ్చికి త్వరలోనే చెల్లుచీటీ

- ప్రజల పొలాల్లో పునాది రాళ్లపై ఆయన ఫొటోలా?
- ల్యాండ్ టైటిలింగ్ పేరుతో భూముల కబ్జాకు కుట్ర
- పెదనందిపాడు మండల పర్యటనలో పెమ్మసాని

**గుంటూరు, మహానాడు:**

'ల్యాండ్ టైటిలింగ్ పేరుతో ప్రజల పొలాల్లో పునాది రాళ్లపైన జగన్ ఫొటోలను అతికించు కున్నారు. ఎవరి ఆస్తుల్లో ఎవరి ఫొటోలు అతికించుకుంటారు...ఇదేనా ప్రజా సంక్షేమం?' అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశ్నించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం పెదనందిపాడు మండలంలో శుక్రవారం ఆయన అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పర్యటనలో భాగంగా నాగభైరవపాలెం, జరుగువారిపాలెం, ఉప్పలపాడు, పరిటాలవారిపాలెం, అన్నవరం, రాజు పాలెం, పాలపర్రు, అభినయని గుంట పాలెం, గిరిజవోలు గుంట పాలెం, గోగులమూడి, కాట్రపాడు, కుసులూరు గ్రామాల్లో సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మాట్లాడుతూ గ్రామాల్లోకి రాకపోకలు సాగించే రహదారులు ఇబ్బందికరం గా మారాయని, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రజల వినతులు సావధానంగా విన్న తర్వాత పెమ్మసాని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల సహకారంతో వచ్చిన జలజీవన్ మిషన్ నిధులను ఈ జగన్ కేవలం కడపకు మాత్రమే తరలించుకున్నారని విమ ర్శించారు. టీడీపీ అధికారంలోకి రాగానే నివాసాలకు కొళాయి కనెక్షన్లు వచ్చేలా కృషి చేస్తామ ని, నకిలీ విత్తనాలు ఎరువులు మార్కెట్లోకి రాకుండా అరికడతామని తెలిపారు. రైతుల ప్రోత్సా హకాల నిమిత్తం పసుపు, మిర్చి, టొమాటో ఇతర పంటల అభివృద్ధికి సహకరిస్తామని భరోసా ఇచ్చారు. సీఎస్ఆర్ రాజ్యసభ నిధులతో అభివృద్ధికి పునాది వేస్తానని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు సులభతరమయ్యేలా స్కిల్ డెవలప్మెంట్‌కు, అవసరమైతే సొంత ఖర్చులతో అందిస్తానని స్పష్టం చేశారు. బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ పర్యటనలో భాగంగా ప్రతి గ్రామాన ఉన్న సమస్యలను గుర్తించామని చెప్పారు. ఈ గ్రామాల్లో వైసీపీ మొత్తం ఖాళీ అవుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ మాట్లాడుతూ వైసీపీ అరాచకాలతో విసుగు చెంది ప్రజలు టీడీపీ వైపు చూస్తున్నారన్నారు. జగన్ విధ్వంస పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య, ముస్లిం నాయకులు సయ్యద్ ముజీబ్, ఉగ్గిరాల సీతారామయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం డంపుల వెనుక... డాన్ కాకాణే...


- మంత్రిగా వెలగబెడుతున్నా ఆయన బుద్ధి మారలేదు
- 2014 ఎన్నికల్లోనూ గోవా మందుతో అమాయకులను చంపాడు
- మళ్లీ ఇప్పుడు కూడా లక్షల సీసాలు దించేశాడు
- పంటపాళెం, విరువూరులో దొరికిన మద్యం ఎక్కడిది?
- దుకాణాల నుంచి తెచ్చారా..డిస్టిలరీస్ నుంచి దించారా?
- గోవా నుంచి తెచ్చి లేబుళ్లు మార్చారా?
- అక్రమ నిల్వలపై సమగ్ర దర్యాప్తు చేయించాలి
- ఆయనపై ఏ1గా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి
- ఈ విషయంపై ఆర్వో నుంచి ఈసీ వరకు ఫిర్యాదు చేస్తాం
- ఎస్పీ కార్యాలయం సాక్షిగా మా ఫోన్ల ట్రాక్ చేస్తున్నారు
- కాకాణి కోసం పనిచేసే ఏ అధికారినీ వదిలిపెట్టం
- సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**నెల్లూరు, మహానాడు:**

సర్వేపల్లి ఎమ్మెల్యేగా రెండోసారి ఎన్నికై మంత్రిగా వెలగబెడు తున్నా కాకాణి గోవర్ధన్‌రెడ్డి బుద్ధి మారలేదని టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మళ్లీ జనంతో చెత్త మందు తాగించి చంపేందుకు ప్రమాదకరమైన మద్యాన్ని ఊళ్లలోకి దించాడని ఆరోపించారు. ఇప్పటికే సర్వేపల్లి నియోజకవర్గంలో ముత్తుకూరు మండలం పంటపాళెం, పొదలకూరు మండలం విరువూరులో రెండు డంపులు దొరికాయి. పంటపాళెంలో మద్యంతో చిక్కిన మారు సుధాకర్ రెడ్డి వైసీపీ కీలక నేతే కాక కాకాణికి వ్యాపారంలోనూ, టోల్ గేటు లోనూ భాగస్తుడ న్నారు. సుధాకర్ రెడ్డి వద్ద 4,232 మద్యం సీసాలు దొరికాయని, వాటిలో వైట్ హాల్‌తో పాటు సర్వేపల్లి ఎస్ఎన్‌జే డిస్టిలరీలో తయారయ్యే రాయల్ ప్యాలెస్ సీసాలు న్నాయని పేర్కొన్నారు. నిన్న మళ్లీ పొదలకూరు మండలం విరువూరులో వైసీపీ నేత చిర్ల రాజగోపాల్‌రెడ్డి రైసు మిల్లులో 2069 సీసాలు చిక్కాయి. పంటపాళెంలో సుధాకర్ రెడ్డితో పాటు ఆయన డ్రైవర్లపై కేసు పెట్టారు. విరువూరులో రైసుమిల్లు యజమాని రాజగో పాల్‌రెడ్డితో పాటు కాపాలదారు పైనా కేసు కట్టారు. ఆ 6300 మద్యం సీసాలు ఎవరి ప్రయోజనాల కోసం తెచ్చారనే అంశంపై అధికారులు దృష్టి సారించకపోవడం సరికాదన్నారు. కాకాణికి ప్రయోజనం కలిగించేందుకే భారీఎత్తున మద్యం డంప్ చేశారని, ఆయనపై కేసు పెట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. 2014 ఎన్నికల్లోనూ నాలుగు డంప్‌లు దొరికాయి. అప్పట్లో గవర్నర్ పాలనలో ఎక్సైజ్ అధికారులు సమగ్ర విచారణ జరిపి నాలుగు కేసుల్లో కాకాణిని నిందితుడిగా తేల్చారు. లేబుళ్లు మార్చి అమాయకుల ప్రాణాలు తీసేందుకు కాకాణి వెనుకాడడు. కల్తీ మద్యం కేసుల్లో కాకాణికి సహ నిందితులుగా పాండిచ్చేరి, బెంగళూరు, చెన్నై, గోవాకు చెందిన మద్యం మాఫియా డాన్లు ఉన్నారు. చెన్నైకు చెందిన ఇంటర్నేషనల్ స్మగ్లర్ అప్పూ ఇదే కేసులో జైలులో ఉంటూ ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తుచేశారు.

### అటవీ ప్రాంతంలో మద్యం సీసాల రీ ప్యాకింగ్...

ఎస్.ఎన్.జే డిస్టలరీస్ యాజమాన్యాన్ని కాకాణి బెదిరించి రాయల్ ప్యాలెస్ బ్రాండ్‌తో వ్యాపారం చేస్తున్నాడని మూడేళ్లుగా సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలుసు. పంటపాళెం, విరువూరులో ఎక్కువ సంఖ్యలో దొరికింది ఈ మందు సీసాలే. సీజ్ చేసిన మద్యం బాటిళ్లపై బార్ కోడ్ స్కాన్ చేస్తే ఏ



దుకాణానికి కేటాయించిన స్టాకో స్పష్టంగా అర్థమవుతుందని, ఆ దిశగా అధికారులు ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నించారు. అసలు స్థానిక డిపోల నుంచి ఈ మద్యాన్ని తీసుకొచ్చారా? లేక మరోసారి గోవా నుంచి ప్రమాదకరమైన మందును తెచ్చి లేబుళ్లు మార్చారా? అన్న అనుమానం వ్యక్తం చేశారు. రెండు నెలల క్రితం 1.44 లక్షల మద్యం సీసాలను పొలిచెర్లపాడు అటవీ ప్రాంతంలో లారీల నుంచి దించి రీ ప్యాకింగ్ చేసిన తర్వాత ఊళ్లలోని రహస్య ప్రదేశాలకు తరలించినట్టు మాకు సమాచారం ఉంది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే నాటికి ఏ అధికారి స్పందించే పరిస్థితిలో లేరు. పొదలకూరు మండ లం తాటిపర్తి వరదాపురం మైన్‌లో పట్టపగలే ఒక ట్రక్కు ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు చూపించినా ఒక్కరిపై కూడా కేసు నమోదు చేయలేదన్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఇప్పుడైనా స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. కాకాణి అనుచరుల ఇళ్లు, మిల్లుల్లో మళ్లీ మద్యం డంప్‌లు దొరుకు తుంటే ఎస్పీ ఎందుకు స్పందించి ఆయనను అరెస్ట్ చేయరని ప్రశ్నించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న మద్యం దందాపై రిటర్నింగ్ అధికారి నుంచి కేంద్ర ఎన్నికల కమిషన్ వరకు అందరికీ ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.

### ఎస్పీ ఆఫీసు సాక్షిగా సెల్‌ఫోన్ల ట్రాక్...

సర్వేపల్లి నియోజకవర్గంలో ఏడేళ్లు ఎస్సైగా పనిచేసిన వ్యక్తిని ఇప్పుడు కాకాణి స్పెషల్ బ్రాంచ్ లో వేయించుకున్నాడు. ఎస్పీ కార్యాలయంలోనే ఉంటున్న ఆ ఎస్సై మాతో పాటు మా అను చరుల ఫోన్లు ట్రాక్ చేస్తూ కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కాకాణికి సమాచారం ఇస్తున్నారు. స్పెషల్ బ్రాంచ్‌లో ఎస్సై శివకృష్ణారెడ్డి, ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారెడ్డి ఇదే పనిలో ఉన్నారు. వీరిద్దరూ ఆయనకు దగ్గర బంధువులు. సర్వే పల్లి నియోజకవర్గంలో అక్రమ మద్యం రవాణా, డంప్‌ల నిర్వహణ మొత్తం ఎస్సై శివకృష్ణారెడ్డి పర్యవేక్షణలోనే జరుగు తోంది. కాకాణికి కొమ్ముకాస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఈ ఇద్దరు అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఎస్సై శివకృష్ణారెడ్డి వాడుతున్న పర్సనల్ ఫోన్ కాల్ డేటాతో పాటు ఆయన క్రెటా కారు(రిజిస్ట్రేషన్ నంబర్ 10)లో ఎక్కడెక్కడ తిరుగుతున్నాడో గూగూల్ టేకవుట్ తీస్తే బండా రం మొత్తం బయటపడుతుందన్నారు. మంత్రికి ఓఎస్డీగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓ సరళ అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని మానిటర్ చేస్తూ కాకాణి కోసం చాలా కష్టపడుతోంద న్నారు. ఎంపీడీఓల స్థానంలో 20 ఏళ్లుగా ఇక్కడే వివిధ హోదాల్లో పనిచేస్తున్న వారిని నియమించి స్వామి భక్తి ప్రదర్శించుకుంటోందని వ్యాఖ్యానించారు. నేను ఈసీకి ఫిర్యాదు చేసే వరకూ జిల్లా అధికారులు స్పందించలేదు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఆమె నెల్లూరు జిల్లాలో విధులు నిర్వర్తించేందుకు అవకాశమే లేదు. నిబంధనలు ఉల్లంఘించి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఏ అధికారినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

# అమరావతి
కృష్ణా, గుంటూరు



8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 27, ఏప్రిల్ 2024




## రాష్ట్ర ప్రయోజనాల కోసమే
# ఎన్డీఏ కూటమికి మద్దతు

- టీడీపీ పాలనలో బీసీలకు సామాజిక న్యాయం
- బీసీ సంక్షేమ సంఘం నాయకుల ప్రకటన
- గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసానితో సమావేశం

**గుంటూరు, మహానాడు:**
గడిచిన ఐదేళ్లుగా బీసీలపై హత్యలు, అత్యాచారాలు, వేధింపులు చేయడమే ఈ ప్రభుత్వం ధ్యేయంగా మారింది. బీసీలు రాజ్యాధికారం చేపట్టాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యం. బీసీ సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలకు మళ్లించి ఈ సీఎం చోద్యం చూస్తున్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ హక్కు చట్టం టీడీపీతోనే సాధ్యమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కేశన శంకర్రావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖరరావు పేర్కొన్నారు. గుంటూరు అమరావతి రోడ్డు స్వగృహ కన్వెన్షన్‌లో బీసీ రాష్ట్ర సంక్షేమ సంఘం ఎన్డీఏ కూటమికి మద్దతు తెలుపుతూ శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులతో పాటు పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. కేశన శంకర్రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి సంక్షేమ సంఘం నాయకులు నుంచి అభిప్రా య సేకరణ తీసుకున్న తర్వాతే ఎన్డీఏ కూటమికి మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. బీసీలకు ప్రత్యేక రక్షణ హక్కు చట్టం కల్పిస్తామని ప్రకటించిన తర్వాత టీడీపీపై నమ్మకం పెరిగింది. ఈ ప్రభుత్వంలో బీసీ సామాజి వర్గానికి చెందిన పలువురు ఐఏఎస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల కు నిజాయితీగా పని చేశారన్న ఒకే ఒక కారణంతో ఈ ప్రభుత్వం పోస్టింగ్‌లు ఇవ్వకుండా వేధిస్తోందని, రాష్ట్రం పారిశ్రామికంగా ఎదగాలన్నా, యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నా ఎన్డీఏ కూటమి విజయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు.

**16 యూనివర్సిటీలలో ఒక్క పోస్టేనా...**

పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ 2019లో జగన్ చెప్పిన మాటలు విని బీసీలలో అన్ని వర్గాలు ఆయనకు ఓట్లు వేశాయి. కానీ అధికారంలోకి వచ్చాక బీసీలకు అన్యాయం చేశారు. 16 యూనివర్సిటీలలో వైస్ ఛాన్సలర్ అవకాశాలు ఉంటే కేవలం ఒక్క పోస్టు మాత్రమే బీసీలకు ఇచ్చారు. జగన్ దృష్టిలో నవరత్నాలు తప్పించి మరో అభివృద్ధి, సంక్షేమం గురించి ఆయనకు పట్టదు.

ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టింది. మా ప్రభుత్వం వచ్చాక ఇసుక పాలసీపై తగు నిర్ణయం తీసుకుంటుంది. బీసీ సంఘాల నాయకులు మళ్లీ వెనక్కి వచ్చి కూటమికి మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి లేదు, సాధికారత అంతకన్నా లేదు. బీసీలను కులాల వారీగా విభజించిన కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఈ వైసీపీ ప్రభుత్వం వాడుకుంటుందన్నారు. మహమ్మద్ నశీర్ అహ్మద్ మాట్లాడుతూ చంద్రబాబు బీసీలకు పదవుల శాతాన్ని పెంచారు. కానీ జగన్ ప్రభుత్వం బీసీలను పదవులకు, రాజ్యాధికారానికి దూరం చేసే విధంగా పాలన చేస్తుందన్నారు.

ఈ పక్షపాత వైఖరిని ప్రతి ఒక్క బీసీ నాయకులు గుర్తించాలని కోరారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు క్రాంతికుమార్ మాట్లాడుతూ ఈ వైసీపీ పెద్దలు బీసీలకు సంబంధించిన 56 కార్పొరేషన్లలో బీసీలకు నాయకత్వం అవకాశాలు కల్పించారా? ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి గురించి ఏ రోజైనా బయటకు వచ్చి ప్రశ్నించారా? ఈ రాష్ట్రంలో బీసీల్లోని 90 శాతం ఉన్న భవన నిర్మాణ కార్మికుల గురించి ఏ రోజైనా పట్టించుకుందా? బీసీలపై వేధింపుల గురించి వైసీపీ ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరపు నాగమ ల్లేశ్వరరావు, నిమ్మల శేషయ్య, బాతుగున్నల శ్రీనివాసరావు, మల్లె ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భూదోపిడీని ప్రోత్సహించేలా
# వైసీపీ సర్కార్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

- జగనన్న భూ రక్షణ పేరుతో భూ భక్షణకు పాల్పడుతున్న వైసీపీ నేతలు
- భూ బకాసురుడుగా మారిన సీఎం
- వైసీపీ ప్రభుత్వంపై ఎన్డీయే కూటమి నేతల ధ్వజం
- విలేకర్ల సమావేశంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శివశంకర్, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి

**మంగళగిరి,మహానాడు:**
భూ దోపిడీని ప్రోత్సహించేలా వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రూపకల్పన జరిగిందని జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు స్పష్టం చేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట్‌ను నిరసిస్తూ కూటమి పార్టీల నేతలు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు.

**కోర్టులకు వెళ్లే వీలూ లేకపోవడం దారుణం: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.శివశంకర్**



భూ దోపిడీకి తెర లేపే విధంగా నూతన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కూటమి పార్టీలు ప్రజలతో కలసి అనేక ఉద్యమాలు చేపట్టాయి. లోప భూయిష్టంగా ఉన్న కొత్త చట్టాన్ని కేంద్రం వ్యతిరేకించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సవరణలు చేసి అమలు చేసేందుకు ప్రయత్నిస్తోంది. బాధితులైన భూహక్కుదారులు కోర్టులను సైతం ఆశ్రయించేందుకు వీలు లేకుండా చట్టంలో పేర్కొనడం దారుణం. ల్యాండ్ టైటిలింగ్ అధికారి ఓ భూమిని ధృవీకరించిన తర వాత స్వల్ప వ్యవధిలో అభ్యంతరాలు రాకుంటే బాధితుడి ఫిర్యాదు చెల్లదు.

భూ హక్కు చట్టం 1909లోని ఏ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా ప్రభుత్వం నూతన చట్టాన్ని అమలు చేసేందుకు కుయుక్తులు పన్నుతోంది. ప్రభుత్వం భూసర్వే కేవలం 4 వేల గ్రామాల్లో నిర్వహించింది. ఇంకా 13 వేల గ్రామాల్లో సర్వే పూర్తి చేయకుండా ఆఘ మేఘాలపై ఈ చట్టాన్ని అమలు చేసేందుకు ఉవ్విళ్లూరుతోంది.

**బినామీ కంపెనీలకు వేలాది ఎకరాలు ధారాదత్తం: టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్**

జగనన్న భూరక్ష పేరుతో సీఎం జగన్మోహన్ రెడ్డి భూ భక్షణకు పాల్పడుతున్నారు. పాదయాత్రలో అన్ని జిల్లాలు తిరిగిన జగన్ ఎంతో విలువైన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను గుర్తించారు. సోలార్ విద్యుత్ పార్క్ ఏర్పాటు పేరుతో వేలాది ఎకరాల ప్రభుత్వ భూముల్ని తన బినామీ కంపెనీలైన ఇండోసోల్, షిరిడి సాయి కంపెనీలకు ధారాదత్తం చేశారు. కాదేదీ తాకట్టుకు అనర్హం అన్నట్లుగా చివరికి రాష్ట్ర సచివాలయాన్ని సైతం తాకట్టు పెట్టడం విస్మయానికి గురిచేస్తోంది. వైసీపీ నేతల భూ కబ్జాల ఫలితంగా సీఎం సొంత జిల్లా కడపలో చేనేత వర్గానికి చెందిన సుబ్బారావు కుటుంబం సామూహిక ఆత్మహత్యలకు పాల్పడటం బాధాకరం. భూముల రీ సర్వే పేరుతో ప్రజల ఆస్తుల చుట్టూ తన ఫోటోతో హద్దు రాళ్ళు వేయించుకోవడంలో జగన్మోహన్ రెడ్డి ఆంతర్యమేమిటో ప్రజలు గ్రహించాలి.

**రాష్ట్రంలో జగన్ రాజ్యాంగం అమలవుతోంది: బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి**

రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులుగా జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగం అమలవుతోందని ప్రజలు భావిస్తున్నారు. జగన్ కనుసన్నల్లో భూ బకాసురులు ప్రజల ఆస్తుల్ని కబ్జా చేస్తూ కొల్లగొడుతున్నారు. భూ చట్టాన్ని డిజిటలైజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలకు తూట్లు పొడుస్తూ జగన్మోహన్ రెడ్డి భూ హక్కు చట్టాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నారు. భూ హక్కు చట్టాన్ని రెవెన్యూ అధికారుల చేతుల్లో పెట్టడం ద్వారా ప్రజలకు ఎటువంటి మేలు జరగదు. తిరుపతిలో రిజిస్టరైన పట్టా భూములు సైతం వైసీపీ నేతలు కబ్జా చేస్తున్నారు. బాధితులు న్యాయం కోసం పోరాడితే అధికార పార్టీ నేతలు వారిపై దౌర్జన్యాలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు పేర్లు మార్చి రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా ప్రచారం చేసుకొంటోందన్న విషయాన్ని ప్రజలు గమనించాలి. ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తోన్న వైసీపీ ప్రభుత్వం పతనమవ్వడం ఖాయం. రానున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసి అన్నివర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తుంది. ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి ఎన్డీయే కూటమికి మద్దతు పలకాలి.

# బాలింతలు కూడా కోలుకుంటారు.. నీకు ఇంకా తగ్గలేదా జగన్?

- విద్యార్థులపై జగన్ చేసిన దాడి తాలుకా గాయాలు
- జగన్, వెల్లంపల్లిపై దర్శిత్ విమర్శనాస్త్రాలు
- మే13న జరగబోయే ఎన్నికల్లో ఓటుతో జగన్ పై దాడి
- యువత ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశం లోనే ప్రధమ స్థానం
- ఐదేళ్లుగా విద్యార్థుల జీవితాలతో జగన్ ఫుట్ బాల్
- ఎయిడెడ్ విద్యాసంస్థల భూములపై జగన్ కన్ను
- ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలుపుదల, విద్యార్థులు అప్పులపాలు
- జగన్, వెల్లంపల్లి డ్రామాలపై విరుచుపడ్డ టి.ఎన్.ఎస్.ఎఫ్
- టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్
- జగన్ గులకరాయి డ్రామా పై మీడియా సమావేశం

**విజయవాడ,మహానాడు:**
విద్యార్థులకు అండగా వుంటాను. మీ పిల్లలను చదివిస్తాను. ఉద్యోగస్తులను చేస్తా అంటూ మాయ మాటలు, కోడి కత్తి డ్రామ ఆడి అధికారంలో వచ్చిన జగన్... అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో విద్యార్థి లోకంపై దాడికి తెగబడ్డాడు. గత ఐదేళ్లుగా విద్యార్థుల జీవితాలతో ఫుట్ బాల్ ఆడుకుంటున్నాడు. విద్యార్థులకు అయిన గాయాలు పట్టించుకోని జగన్... కనిపించని గులకరాయి దెబ్బకి 13 రోజులైన స్టిక్కర్‌లు అంటించుకుని డ్రామాలు ఆడుతున్నాడు. బాలింతలు కూడా పన్నెండు రోజుల్లో కోలుకుంటారు.ఇన్ని రోజులైన కనిపించని గులకరాయి గాయం జగన్‌కి ఇంకా తగ్గలేదా? ఎలక్షన్స్ అయ్యే వరకూ స్టికర్ తొలగించరా అంటూ టి.ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్ విమర్శనాస్త్రాలు సంధించారు.

జగన్, వెల్లంపల్లి గులకరాయి డ్రామాపై, గత ఐదేళ్లుగా విద్యార్థులకు జగన్ చేసిన మోసాలపై టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ భవనం ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దర్శిత్ జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ మీడియా సమావేశంలో టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు తగలని గాయాలకు కనిపించే కట్లు కట్టుకొని వారి నిరసన, వ్యతిరేకత తెలియజేశారు.

ఈ మీడియా సమావేశంలో పొట్లూరి దర్శిత్ మాట్లాడుతూ “ఈ రోజు మా విద్యార్థి లోకంపై దాడి జరిగింది. ఈ దాడి చేసింది స్వయానా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. కనిపించని ఓ గులకరాయి తగిలితేనే పన్నెండు రోజులుగా నాటకాలు ఆడుతున్న పరిస్థితి వుంది. మరి గత ఐదు సంవత్సరాలుగా జగన్ విద్యార్థుల జీవితాలతో ఫుట్ బాల్ ఆడుకున్న పరిస్థితి రాష్ట్రంలో చూస్తున్నాము. దాని తాలుకా గాయాలే ఇవి అని మీకు తెలియజేస్తున్నాను. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కూడా ప్రతి ఏడాది ఏదోక విధంగా విద్యార్థుల జీవితాల మీద అనేక రకాల దాడులు చేసిన వ్యక్తి జగన్ రెడ్డి..



ముందుగా స్కూల్ విద్యార్థులపై ఒకరకమైన దాడి..ఎలా అంటే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక డీఎస్సీ కూడా ప్రకటించకుండా, ఉద్యోగాలు భర్తీ చేయకుండా, స్కూల్ నాణ్యమైన విద్యను అందించే కార్యక్రమానికి గండి కొట్టిన పరిస్థితిని చూశాం. అదే విధంగా ఇంటర్ విద్యార్థులు, డిగ్రీ విద్యార్థుల విషయానికి వస్తే వాళ్ల పై మరో రకమైన దాడి జరిగింది. ఎయిడెడ్ విద్యా విధానంలో అత్యంత నాణ్యమైన విద్యను అందుకుంటున్న విద్యార్థులపై దాడి జరిగింది.

ఈ బకాసురుడు ఎయిడెడ్ విద్యా సంస్థల భూములపై కన్నేసి వాటిని మింగేయాలనే ఆలోచనతో ఆనాడు ఎయిడెడ్ విద్యాసంస్థల యాజమాన్యాలను బెదిరించి ఆ భూములు అప్పగించాలని కోరితే... కొన్ని ఎయిడెడ్ విద్యా సంస్థల యజమానులు అప్పగించారు..కొన్ని కాలేజీలు అప్పగించలేదు. దీంతో విద్యార్థుల ఫీజులు భారీగా పెరిగిపోయాయి. నాణ్యమైన విద్య లోపించింది. అక్కడొక దాడి చేశాడు. అదే విధంగా ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ నిలుపుదల చేసి వారికి వెన్నుపోటు పొడిచి ఓ దాడి చేశాడు.

అలాగే పిజి చదివే విద్యార్థులకు పూర్తిగా ఫీజ్ రీయింబర్స్‌మెంట్ రద్దు చేసి ఓ దాడి చేశాడు. అంబేద్కర్ విదేశీ విద్య అనే ప్రతిష్టాత్మకమైన పథకాన్ని ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల అభ్యున్నతి కోసం చంద్రబాబు అమల్లోకి తీసుకువస్తే, ఈ పెత్తందారి మనస్తత్వం గల జగన్ ఆ పథకాన్ని రద్దు చేసి ఆ సామాజిక వర్గాల విద్యార్థులపై దాడి చేశాడు.

ఇలా విద్యార్థులపై అనేక రకాల దాడులు చేసుకుంటూ ఐదేళ్ల కాలాన్ని వెల్లబుచ్చినటువంటి జగన్ రెడ్డి 12 రోజుల క్రితం తన పై దాడి జరిగిందని చెప్పి...కనిపించని గులకరాయి సాకుగా చూపించి..ఈ రోజు వరకు కూడా ఒక కట్టుకొని తిరుగుతా వున్నాడు. రాష్ట్రంలో ప్రజలు అనుకుంటున్నారు. బాలింతరాలైన సరే 12 రోజుల తర్వాత తన పనులు తాను చేసుకుంటుంది. అయినా జగన్ కనిపించని ఓ చిన్న గులకరాయి తగిలిందని హాస్పటల్‌కి వెళ్లి సర్జరీ డ్రెస్ వేసుకున్నాడు .అక్కడ కుట్లు కూడా వేసిన పరిస్థితి లేదు.

కేవలం ఒక స్టిక్కర్ అంటించారు. ఈ సందర్భంగా ఒక విషయం తెలియజేస్తున్నాను. ఎన్నికల వరకు జగన్ రెడ్డి ఆ స్టిక్కర్ తీయడు. స్టిక్కర్ పెట్టుకొని సిక్టర్ సిఎం..సిక్టర్ క్యాంపెయిన్ చేసుకుంటున్నాడు. ఈ సిక్టర్ సీఎంకి తోడుగా విజయవాడలో ఇంకో దుర్మార్గుడు వున్నాడు. కుడి కంటికి, ఎడమ కంటికి స్టికర్లు, కాటన్ మార్చుకుంటూ ప్రజల్ని మభ్యపెట్టాలని ప్రయత్నం చేస్తున్నాడు. ఈ దండుపాళ్యం ముఠా అంతా డ్రామాలు ఆడుతూ ఓట్లు అడగటానికి వస్తున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థి లోకం తరుపున ఒకటే తెలియజేస్తున్నాము. మీ మీద భౌతిక దాడులు చేయలేము కానీ, ఓటు ద్వారా రేపు మే13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో దాడి చేసి జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు విద్యార్థులందరూ సన్నద్ధంగా వున్నారని తెలియజేస్తున్నాను. విద్యార్థులు, యువతకు ఈ జగన్ రెడ్డి చేసిన అన్యాయం అంత ఇంత కాదు. లక్షకు పైగా వున్న బ్యాక్ లాగ్ పోస్టులన్నీ కూడా చంద్రబాబు నాయుడు ఆ సమయంలో భర్తీ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం మారిన తర్వాత జగన్ రెడ్డి వాటిని భర్తీ చేయలేదు.

పోలీసులు ఉద్యోగాలు భర్తీ చేయలేదు. టీచర్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు. ప్రతి ఏడాది విడుదల చేస్తానన్న జాబ్ క్యాలెండర్ హామీ నెరవేర్చలేదు. విద్యార్థులకు గత ఐదేళ్లుగా అన్యాయం చేసిన ఈ దుర్మారపు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కి బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే వుంది. గతంలో చంద్రబాబు 6 లక్షల ఉద్యోగాలు చూపించి యువతకు ఒక దిక్సూచిలా నిలిచారో..రేపు ఎన్డీయే కూటమి అధికారంలో రాగానే 20 లక్షల ఉద్యోగాలు కల్పించటానికి సిద్దంగా వున్నారు. జగన్ రెడ్డి నిలిపివేసిన నిరుద్యోగ భృతిని కూడా మళ్లీ అమలు చేయబోతున్నారు.

జగన్ రెడ్డి టైమ్ అయిపోయింది. విద్యార్థులు, యువతతో పెట్టకుంటే రాజ్యాలు కూలిపోయాయి., రాజ్యాధికారాలు మారిపోయాయి. రేపు నిన్ను అధికారం నుంచి దించేది మోస పోయిన విద్యార్థులు, యువత అనే సంగతి తెలుసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 23 వేల మంది యువత ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు కాబట్టే ఇంత పెద్ద ఎత్తున యువత ఆత్మహత్య చేసుకుంది. రైతుల ఆత్మహత్య గురించి తెలుసు. యువత ఆత్మహత్యల విషయంలో రాష్ట్రం దేశంలోనే సింహాభాగంలో వుంది.

ఈ పరిస్థితి మన రాష్ట్రంలో వుండటం మనకే కాదు రాష్ట్రానికి కూడా సిగ్గు చేటు..అనంతపురంలో శ్రీకాంత్ అనే నిరుద్యోగి ఉద్యోగం దొరక్క ఆత్మహత్య చేసుకున్నాడు. వాళ్ల కుటుంబానికి జగన్ రెడ్డి ఏమని సమాధానం చెబుతాడు. జగన్ మోహన్ రెడ్డి సిద్దం సిద్దం అంటూ ప్రచార సభలు నిర్వహిస్తున్నాడు. జగన్ రెడ్డి దేనికి సిద్ధం, ఉద్యోగాలు ఇవ్వకపోవటానికి సిద్ధం, యువత ఆత్మహత్యల కారణానికి నువ్వు సిద్ధం, రేపు నువ్వు ఓడిపోవటానికి కూడా నువ్వు సిద్ధంగా వుండాలని””” తెలియజేస్తున్నాను.ఈ మీడియా సమావేశంలో టి.ఎన్.ఎస్.ఎఫ్ సభ్యులు కె.ప్రవీణ్, మనీష్ వర్మ పాల్గొన్నారు.


Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144